నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 02 అక్టోబర్ 2024 | www.navatelangana.com

జోగిపేటలో తెలంగాణ అమరుడి వర్ధంతి

నవతెలంగాణ-జోగిపేట



తెలంగాణ విద్యార్థి అమరుడు కే.పి. రవీందర్ రాజు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జోగిపేట పట్టణంలోని అతని స్వగృహంలో బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రవీందర్ వర్ధంతి సందర్భంగా ఆయన సోదరుడు రాజు పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నివాళ్లర్పించిన వారిలో మార్కెట్ మాజీ చైర్మన్ డి బి నాగభూషణం, కౌన్సిలర్ చందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, పిట్ల లక్ష్మణ్, మొగులయ్య పిట్ల లక్ష్మణ్, గాజుల అనీల్ కుమార్, కుటుంబ సభ్యులు పీట్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోసానిపేట పాఠశాలను పరిశీలించిన ట్రైయినీ కలక్టర్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని పోసానిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా ట్రెయిని కలెక్టర్ మనోజ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీ ఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గురుకులాల్లో... కలెక్టర్ రాత్రి బస





- ఎమ్మెల్యేలు, ఎంపీలూ పర్యటించాలి
- తల్లిదండ్రుల ఓట్లు కావాలి...పిల్లల గోస పట్టదా
- అధ్వాన్నంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు
- సదుపాయాల లేమి... పౌష్టికాహార కొరత
- అన్ని హాస్టళ్లు, గురుకులాల్లోనూ రాత్రి బస చేయాలి: కేవీపీఎస్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సాంఘీక సంక్షేమ హాస్టళ్లే కాదు గురుకులాల పరిస్థితి సైతం అధ్వాన్నంగా తయారైంది. ప్రభుత్వం సకాలంలో బిల్లులివ్వట్లేదు. దీంతో పిల్లలకు నాణ్యమైన భోజనం అందని ద్రాక్ష అయ్యింది. అద్దె భవనాల్లో అరకొర వసతులు...రక్షిత మంచినీరు కరువు. పరిసరాల పరిశుభ్రత లేక వ్యాధులకు గురవుతున్నారు. మెడికల్ చెకప్స్ లేక పిల్లలు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుంది. కాస్మోటిక్, ప్యాకెట్ మనీ ఇవ్వట్లేదు. దీంతో తలకు నూనె, వంటికి సబ్బులు సైతం ఇంటి నుంచే తెచ్చుకోవాలి. హాస్టళ్లు, గురుకులాల పర్యవేక్షణ గాలికి వదిలేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు చిట్కూల్ సీఓఈ గురుకులంలో రాత్రి బస చేశారు. పిల్లలతో గడిపి మంచిచెడుల్ని ఆరాతీశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర అధికారులు సైతం రెగ్యులర్‌గా హాస్టళ్లు, గురుకులాల్ని సందర్శించి రాత్రి బస చేస్తే బాగుంటదని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో సాంఘీక సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలున్నాయి. వీటిల్లో పదో తరగతి నుంచి కళాశాల హాస్టళ్లు, గురుకులాలున్నాయి. కళాశాల హాస్టళ్లు పూర్తిగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మరుగుదొడ్లు, మంచినీటి వసతి, గ్రౌండ్ సదుపాయంలేదు. సంగారెడ్డి, జహీరాబాద్‌లో కళాశాల హాస్టలన్నీ అద్దె భవనాల్లో మగ్గుతున్నాయి. ఏప్రిల్ నుంచి మెస్, కాస్మోటిక్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో హాస్టళ్లల్లో నాసిరకం భోజనం పెడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, మంచినీటి సదుపాయంల్లేక విద్యార్థులు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రత్యేకంగా డాక్టర్, నర్సు మెడికల్ చెకప్ చేయాల్సి ఉన్నా ఎవ్వరూ రావట్లేదు. పిల్లలే ఆసుపత్రులకు వెళ్తున్నారు. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలున్నాయి. ప్యాన్లు, లైట్లు, బోర్లు రిపేర్లకు వస్తే చేయించే పరిస్థితిలేదు. హాస్టళ్లల్లో ఒకే ప్యాన్ కింద కుప్పలుగా పిల్లలు నిద్రపోతున్నారు. దుప్పట్లు, దుస్తులు కూడా సరిగ్గా ఇవ్వలేదు. ట్యూషన్ చెప్పే పరిస్థితిలేదు. పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు తమ సమస్యల్ని ఎవరికి చెప్పుకునే పరిస్థితి లేదు. అందుకే కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తరచూ తనిఖీ చేయడంతో పాటు నెలకోసారి రాత్రిపూట బస చేయాలని కోరుతున్నారు.

గురుకులంలో కలెక్టర్ రాత్రి బస

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం చిట్కూల్ సీఓఈ గురుకులంలో రాత్రి బస చేశారు. రాత్రి 7.30 నుంచి ఉదయం 6.30 గంటల వరకు అక్కడే ఉన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్, విద్యా బోధన, వసతి, సదుపాయాలు, రోజువారి దినచర్య, మెనూ అమలు వంటి అంశాలపై ఆరా తీశారు. ప్రిన్సిపాల్, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల గదుల్ని సందర్శించారు. టెన్త్, ఇంటర్‌ను కొన్ని ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను పరిశీలించారు. తరగతి గదులు, డార్మిటాల్, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలో సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో గడిపి చదువు ప్రాధాన్యతను గుర్తు చేశారు. రాత్రి అక్కడే బస చేశారు. జిల్లా కలెక్టర్ నేరుగా పిల్లలతో గడిపి మాట్లాడడం, సమస్యలు తెల్సుకోవడం, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పడం ద్వారా విద్యార్థుల్లో భరోసా కల్పించారు.

ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం బస చేయాలి

ప్రజల ఓట్లతో గెల్చిన ప్రజా ప్రతినిధులు సైతం రెగ్యులర్‌గా హాస్టళు, గురుకులాల్ని సందర్శించాలనే డిమాండ్ ఉంది. సంగారెడ్డి జిల్లాలో ఐదుగురు, మెదక్‌లో ఇద్దరు, సిద్దిపేట జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలున్నారు. వీరిలో దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ఇద్దరు మంత్రి హోదాలో ఉన్నారు. ఇద్దరు ఎంపీలు సైతం ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు ఎమ్మెల్సీలు కూడా ఉన్నారు. వీరంతా నెలకు ఒక్క సారి హాస్టళ్లు, గురుకులాలు, కస్తూర్బాల్లో రాత్రి బస చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు హాస్టళ్లు, గురుకులాల్ని పరిశీలించేందుకు వెళ్లడం ద్వారా విద్యార్థుల సమస్యలు తెల్సుకుంటారు. వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అధికారులు సైతం మరింత శ్రద్ధ చూపేందుకు వీలుంటది. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పీ, మున్సిపల్ చైర్మన్లు తరచూ తనిఖీ చేయడం ద్వారా నిర్వహణ మెరుగుపడే ఛాన్స్ ఉంది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు వచ్చి హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులు, ఆహారం, వైద్యం వంటి అంశాలను పరిశీలించి లోపాల్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రజా ప్రతినిధులూ బస చేయాలి: అశోక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు తరచూ హాస్టళ్లు, గురుకులాల్ని తనికీ చేయాలి. నెలకోసారి బస చేసి విద్యార్థుల సమస్యలు తెల్సుకోవాలి. వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. కాలేజీ హాస్టలన్నీ అద్దెభవనాల్లోనే ఉన్నాయి. గురుకులాల్లో కూడా నాణ్యమైన ఆహారంర పెట్టట్లేదు. వైద్య సదుపాయల్లేక విద్యార్థులు తరచూ ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వట్లేదు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి.

ఫోన్ మాట్లాడుతూ.. ఎర్తింగ్ వైరుపై కాలు పెట్టి

- విద్యుత్ షాకుతో యుకకుడి మృతి

నవతెలంగాణ-జోగిపేట

ఫోన్ మాట్లాడుతూ.. ఎర్తింగ్ వైరుపై ప్రమాదవశాత్తు కాలు పెట్టడంతో విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన అందోల్ మండలం అన్నసాగర్ గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్రంకి నర్సింలు(28) గ్రామ సమీపంలోని కట్టెల మిషన్‌లో గత కొన్నేండ్లుగా సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం కట్టెల మిషన్ వద్ద మహిళలు గడ్డి తీసే పనులు చేస్తున్నారు. వారికి అతడు పనులు చెప్పి.. ఫోన్ మాట్లాడుతూ అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళుతూ ప్రమాదవశాత్తు ఎర్తింగ్ వైరుపై కాలు పెట్టాడు. దాంతో ఒక్కసారిగా కరెంట్‌షాక్‌కు గురై కుప్పకూలాడు. స్థానికులు 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినటుట వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న సీఐ అనిల్‌కుమార్, ఎస్సై పాండు తమ సిబ్బందితో ప్రభుత్వాసుపత్రికి వెళ్లి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీలో ఉంచారు.

నల్ల బ్యాడ్జీలతో ఏఈఓల నిరసన

నవతెలంగాణ-న్యాల్‌కల్



న్యాల్‌కల్ రైతు వేదికలో ఆయా క్లస్టర్ల వ్యవసాయ ఏఈవోలు మంగళవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఏఈవోలు సాయి కిరణ్ రెడ్డి, నాగేష్ మాట్లాడుతూ.. డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా పనిభారం పెరుగుతు న్నదన్నారు. గ్రామాల్లో వ్యవసాయ సహాయకులను నియమించాలని, మొబైల్ సౌకర్యం కల్పించాలన్నారు. 500 మీటర్ల జిపిఎస్ లోకేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ప్రధాన సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఏఈఓ లు సాయిలు, మాధవి, సనిత్ రెడ్డి, సుమలత పాల్గొన్నారు.

ఏఎన్‌సి టార్గెట్ రద్దు చేయాలి

- మూడేండ్ల లెప్రసీ బకాయి డబ్బులు చెల్లించాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ ముట్టడి
- డీఎంఅండ్‌హెచ్‌ఓ హామీతో ధర్నా విరమణ

నవతెలంగాణ-సంగారెడ్డి





ఏఎన్‌సి టార్గెట్ రద్దు చేయాలని.. మూడేండ్ల లెప్రసీ బకాయి డబ్బులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటియూ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్‌ను మంగళవారం 4 గంటల పాటు ముట్టడించారు. చివరకు డీఎంఅండ్ హెచ్‌ఓ గాయత్రి దేవి హామీతో ధర్నా నిర్వహించారు. కాగా ధర్నా సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. 20 ఏండ్ల నుంచి ఆశా వర్కర్స్ అనేక సేవలందిస్తున్నా.. వారికి నేటికీ కనీస వేతనం లేదన్నారు. కరోనా సమయంలో ముందుండి ప్రజల ప్రాణాలు కాపాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం వైరల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో.. ఇంటింటి తిరిగి సర్వేలు చేస్తూ ప్రజలకు తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నారన్నారు. 35 రకాల రికార్డ్‌లు రాస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, మెడికల్ పనులు, అనేక రకాల సర్వేలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ వారికి వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే రూ.18000 ఇస్తామని చెప్పినప్పటికీ.. అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇప్పటిదాకా అతీగతి లేదన్నారు. మెడికల్ ఆఫీసర్‌లు ఏఎన్‌సిలు కావడం లేదని టార్గెట్లు పెట్టి వేతనాలు కట్ చేస్తున్నారని ఆరోపించారు. ఆశా వర్కర్లకు జాబ్ చార్ట్ ఇవ్వాలని.. టార్గెట్ రద్దు చేయాలన్నారు. ప్యుటమీ డబ్బులను ఆశలతో తెప్పించే పనిని ఆపాలని.. లెప్రసీ పల్స్ పోలియో బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. అనంతరం డీఎం అండ్‌హెచ్‌ఓ గాయత్రి దేవి మాట్లాడుతూ.. తమ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామని, వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు బాబురావు, ఆశ యూనియన్ నాయకులు వరలక్ష్మి, యశోద, ప్రశాంతి, వీరమని, గంగ, శశికళ, నందమ్మ, సంగీత, హైమావతి, శశిరేఖ, లక్ష్మి, ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె


- దాక్టర్‌కు సమ్మె పత్రం అందజేసిన ఆశావర్కర్‌లు
- శ్రమదోపిడికి గురవుతున్నామంటూ ఆవేదన



నవతెలంగాణ-కోహెడ

ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించేంతవరకు శాంతియుత సమ్మె చేసేందుకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొంటున్నట్లు సోమవారం డాక్టర్ నిమ్రాతరుణమ్‌కు ఆశా కార్యకర్తలు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇరవై ఏళ్లుగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళున్నామన్నారు. అయినప్పటికి శ్రమదోపిడికి గురవుతున్నామే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్‌లకు పారితోషికం రద్దు చేసి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఎక్స్‌గ్రేషియా, హెల్త్‌కార్డు, ప్రమోషన్‌లు లాంటి సదుపాయాలని కల్పించాలని కోరారు. అలాగే ఎలెసీడీసీ, పల్స్‌పోలియో, కంటి వెలుగు లాంటి సర్వేల పెండింగ్ డబ్బులను ఇప్పించాలని కోరారు. పల్లె దావఖానా తాళం తీసి, ఆశా కార్యకర్తలతో ఊడ్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొత్తగా వచ్చిన జాబ్ చార్టును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశావర్కర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు శాంతియుత సమ్మెలో పాల్గొంటున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దబ్బెడ రజిత, రాజమణి, సుజాత, అశ్విని, మమత, విజయ, సునీత, అంజలి, శైలజ, అనిత, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం



కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించిన ఆశా కార్యకర్తలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది. ఎన్నో ఎండ్లుగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సూచనలిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తున్నామన్నారు.

దబ్బెడ రజిత (మండల అధ్యక్షురాలు)

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి. రాత్రి పగలు తేడా లేకుండా గర్భిణీలకు చికిత్స నిమిత్తం వెళ్తున్నామని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఫిక్స్‌డ్ వేతనాన్ని ఇప్పించాలి.

రాజమణి (ఆశా కార్యకర్త)

ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించాలి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను గుర్తించాలి. అన్ని సర్వేలలో పాల్గొంటూ పలు సమస్యలను ఎదుర్కోంటున్నాము. పని చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి చేసిన పనికి తగిన వేతనాలు రావడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైన గుర్తించాలని కోరుకుంటున్నాము.

- కొంకటి అశ్విని (ఆశా కార్యకర్త)

నల్లవాగు ఆయకట్టు రైతులపై ఎమ్మెల్యే కక్షసాధింపు

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపణలు

నవతెలంగాణ- కల్హేర్



నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు కింది రైతులపై నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తూ పంటలను ఎండబెట్టే కుట్ర చేస్తున్నారని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆరోపించారు. రైతులతో కలిసి సిర్గాపూర్ మండల ంలోని నల్లవాగు ప్రాజెక్టును మంగళవారం సందర్శించి.. పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టు నిర్మించి 57 ఏండ్లు అయిందన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాత్రమే పూర్తి ఆయకట్టు కింది రైతులకు రెండు పర్యాయాలు నీరందించినట్టు చెప్పారు. ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం ప్రాజెక్టు కుడి కాల్వ కింద నీరు విడుదల చేయకుండా సిర్గాపూర్, కల్హేర్ మండలాల రైతుల పంటలు ఎండబేడుతున్నాడని ఆరోపించారు. ఎడవ కాల్వకు నీరు విడుదల చేసి కామారెడ్డి జిల్లా పిట్లం మండల రైతులకు పంటలు సాగు చేసుకునే అవకాశం కల్పించడం వెనుక కరణమేంటని ప్రశ్నించారు. కుడి కాలువ ఆయకట్టు గల సుల్తానాబాద్, గోసాయిపల్లి, బీబీపేట్, మార్డి, ఖానాపూర్ (కె), కృష్ణాపూర్, కల్హేర్ గ్రామాలకు సాగుకు నీరందించాలని రైతులు కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందజేశారన్నారు. ఇప్పటికైనా స్పందించి ఎడమ కాలువ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి రైతుల పంట లను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పదవీవిరమణ పొందిన నెలలోనే పింఛను ప్రయోజనాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



స్థానికంగా గల ఉద్యోగ భవిష్యనిధి సంస్థ తమ చందాదారులకు, పింఛనుదారులకు చేరువయ్యే విధంగా ప్రతినెల ప్రయాస్ పథకంలో భాగంగా పదవీవిరమణ పొందిన నెలలోనే చందాదారులకు పింఛను ప్రయోజనాలను అందజేస్తున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ కమిషనర్ విశాల్ అగర్వాల్ అన్నారు. సెప్టెంబర్ నెలలో భాగంగా 23 మందికి పిపిఓలను జారీచేసి అందులో 13 మందికి పింఛను మంజూరు పత్రాలను పట్టణంలోని ఈపీఎఫ్ కార్యాలయంలో చందాదారులకు మంగళవారం అందజేశారు. పటాన్‌చెరు కార్యాలయ పరిధిలోని వేర్వేరు పరిశ్రమలలో పని చేసి పదవి విరమణ పొందిన చందాదారులు తమ పింఛను మంజూరు పత్రాలను అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ.. చందాదారులకు మెరుగైన సేవలందించాలనే తమ నిబద్ధతను నెరవేర్చడానికి 'ప్రయాస్' కార్యక్రమం ఒక ప్రయత్నం అన్నారు. యాజమాన్యాలు, చందాదారులు తమకు పింఛను దరఖాస్తు ఫారమ్ తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసిన వారికి పదవి విరమణ పొందిన నెలలోనే పింఛను మంజూరు పత్రాలను అందజేయడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఎఫ్ కమిషనర్-2 శ్రీదేవి, విభాగ పర్యవేక్షకుడు జానకి రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆయిల్ పామ్ సాగుపట్ల అవగాహన

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని మామిడ్గి గ్రామ రైతు వేదికలో హార్టికల్చర్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గోద్రెజ్ కంపెనీ వారు రైతులకు ఆయిల్‌పామ్ పంటపై మంగళవారం అవగాహనా సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా హార్టికల్చర్ అధికారి సోమేశ్వరరావు, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు కోసం రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నదన్నారు. కాబటిట రైతులు ఈ పంట సాగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట వేసిన నాలుగేండ్ల తర్వాత పంట దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. న్యాల్‌కల్‌లో 200 ఎకరాల సాగు జరుగుతున్నదన్నారు. కొత్తరకం పంటయజమాన్య పద్ధతులపై పాటించాల్సిన సూచనలు, సలహాలు ఇచ్చారు. మూడేండ్ల తర్వాత పంట కొనుగోలు గోద్రెజ్ కంపెనీ వారిదే ఉంటుందన్నారు.కాగా ఆయిల్ పామ్‌కు సబ్సిడీ పరికరాలు ఇంత వరకు సక్రమంగా రావడం లేదని అధికారుల ముందు రైతులు మండిపడ్డారు. స్థానిక గంగ్వార్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ అవగాహన సదస్సులో కెవికె శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, శైలజ, వ్యవసాయ అధికారులు బిక్షపతి, అభినాష్ వర్మ, రమేష్ పాటిల్, పండరి, గణేష్, రైతులు నాగప్ప, నర్సారెడ్డి, బల్వంత్ రెడ్డి, మక్బుల్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అల్గోల్ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-జహీరాబాద్



ఇటీవల జరిగిన 68వ జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో జహీరాబాద్ మండలంలోని అల్గోల్ తెలంగాణ మైనారిటీ బాలుర విద్యార్థులు వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ జయరాములు తెలిపారు. పాఠశాల ఆవరణలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖో ఖో(అండర్-14) విభాగంలో రాహుల్, ఖోఖో అండర్-17 విభాగంలో మల్లేశం, ఫుట్బాల్ అండర్-17 విభాగంలో అర్మాన్, వాలీబాల్ అండర్-17 విభాగంలో అఖిల్, మునీర్ మరియు హ్యాండ్ బాల్‌అండర్-17 విభాగంలో షాహిద్ విద్యార్థులు అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు చెప్పారు. తమ పాఠశాల నుంచి ఇంతమంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఇందుకు తమ వంతు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్ , పిఈటి యం.అనిల్‌లను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అకాడమీ కోఆర్డినేటర్ రాజలక్ష్మి, డిప్యూటీ వార్డెన్ సమియోద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, సాగర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్, సిద్దిపేట కలెక్టరేట్



ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించగా, మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫ్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా కలెక్టర్ ఆఫ్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..ఈ నెల 3వ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8వ వరకు ఇది పూర్తి చేయాలని, 9వ స్క్రూటినీ ఉంటుందని, 10వ రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధార ంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖా స్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి, ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయా ల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.500లు అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసా య అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొ న్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరిలు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ, రమాదేవి,సంబంధిత తాసిల్దార్లు సంబంధిత జిల్లా అధికారులు, సిద్దిపేటజిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్ లు ఇతర అధికారుల పాల్గొన్నారు.

ప్రజల తరపున ఎంతటి పోరాటాలకైనా సీపీఐ(ఎం) సిద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సదాశివపేట



ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తే.. ప్రజల తరపున ఎంతటి పోరాటాలకైనా సీపీఐ(ఎం) సిద్ధంగా ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మండలంలోని మెల్గిరిపేటలో జరిగిన సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా ద్వితీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రారంభ సూచికంగా వివిధ గ్రామాల నుంచి హాజరైన ప్రతినిధులతో కలిసి జెండావిష్కరణ చేశారు. ముందుగా ఇటీవలే మృతి చెందిన సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, గతంలో ఏరియా కమిటీ సభ్యునిగా పని చేసిన చంద్రయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయరాజు మాట్లాడు తూ.. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన అంశాలను తెచ్చి ఐక్యంకాకుండా విచ్ఛిన్నం చేయడానికి చూస్తోందన్నారు. ఇన్నేళ్ళ స్వతంత్ర భారతంలో ఇంకా మౌలిక వసతుల గురించి మాట్లాడే దౌర్భాగ్య స్థితిలో ఉండటానికి పాలకుల నయా ఉదారవాద విధానాలే కారణమన్నారు. దేశ రాజకీయాలు వ్యక్తుల చేతులలో నుండి కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిందని.. రాజకీయ కార్పొరేటికరణ జరిగి భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే హాని జరిగే అవకాశం ఉందన్నారు. సంపదను కేంద్రీకృతం చేసి దేశాభివృద్ధిని వెనక్కి నెట్టేస్తున్న మతోన్మాదులకు వ్యతిరేకంగా దేశ సమగ్ర అభివృదికి సీపీఐ(ఎం) చేసే పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్‌పై ప్రజలు విశ్వాసంతో గెలిపిం చారని ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకొని.. హామీలన్నీ అమలు చేయాలని కోరా రు. రైతురుణ మాఫీలో రైతుల ఇంకా అయోమయంలో ఉన్నారన్నారు. రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్‌లు, వెంటనే ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఇళ్ల స్థలాలు, ఇంటి స్థలాల సమస్యలు, మురికి కాలువలు, సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నరన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటమే ఏకైక మార్గమన్నారు. దేశ సమగ్ర అభివృదికి సీపీఐ(ఎం) చేసే పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, ఏరియా కమిటీ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, మండల నాయకులు రమేష్ గౌడ్, నర్సింలు, అనిల్, ఏసోబు, భూషణం, అంజనేయులు, ఖయ్యూం, మల్లేశం, దశరథ్, పుష్పమ్మ, స్వరూప, ఎండి అలీ, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత డబ్బుతో రోడ్లకు మరమ్మతులు

నవతెలంగాణ-జహీరాబాద్





జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలో గల డ్రైవర్ కాలనీలో వార్డు ఇన్‌ఛార్జి మహమ్మద్ ముస్తఫా తన సొంత నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులోని రోడ్లు అధ్వానంగా తయారయ్యాయన్నారు. కొంచెం వర్షం పడినా ఇండ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదన్నారు. దాంతో ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులకు, సంబంధిత శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. దాంతో తానే సొంత డబ్బులతో రోడ్లకు మరమ్మతులు చేయించినట్టు చెప్పారు. దాంతో కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముస్తఫాతో పాటు మహమ్మద్ ముజాహిద్, మహమ్మద్ నాసేర్, మహమ్మద్ వాజీద్ తదితరులు కాలోనివాసులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా జరుపుదాం

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఈసారి బతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా జరపడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్టు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామ పెద్దలతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 9వ తేదీన బతుకమ్మ పండుగ, 12వ తేదీన దసరా పండగను నిర్వహించుకునేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆదివారం సంత ప్రాంగణంలో నిర్వహించనునట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ మాజీ కార్పొరేటర్ అంజయ్య, గ్రామ పెద్దలు కరికే సత్యనారాయణ, జ్ఞానేశ్వర్ గౌడ్, ఒగ్గు బిక్షపతి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం కళాశాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రిన్సిపల్ కళింగ కృష్ణకుమార్ నేతృత్వంలో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఉన్నత చదువుల్లో భాగమైన కళాశాల విద్య విద్యార్థుల భవిష్యత్తుకు గొప్ప దిక్సూచి లాంటిదన్నారు. అత్యుత్తమైన ప్రణాళికలతో నిరంతరం శ్రమిస్తూ ఉత్తమ ఫలితాలతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం గతంలో సీఎస్ఆర్ నిధులు కేటాయించామని గుర్తు చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేట్ కళాశాలలకుకు దీటుగా జిన్నారం కళాశాలను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మాజీ ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు



నేటి నుంచి స్కూళ్లకు సెలవులు కావడంతో.. మంగళవారం రోజున ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి.. తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మ వద్ద ఆటా పాటలతో సంబురంగా గడిపారు.

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రయివేటు పాఠశాలలో ప్రిన్సిపల్ చిమ్ముల లతా జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అలాగే అభ్యుదయ హై స్కూల్, వివేకనంద గ్లోబుల్ హై స్కూల్, ఇండో ఇంగ్లీష్ హై స్కూల్, ఏఎస్ విద్యా విహార్ హై స్కూల్, డాన్ బాస్కో హై స్కూల్ తదితర పాఠశాలల్లోనూ బతుకమ్మ సంబురాలు అంబరాన్నం టాయి. ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ ఆధ్వర్యంలో ఈ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్ విష్ణువర్ధన్ రెడ్డి, చిమ్ముల మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, క్రిస్టియాన, ఆయా పాఠశాలల ఉపాధ్యాయరాల్లు బృందం తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేటలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సదాశివపేట పురపాలక కమిషనర్ ఉమ హాజరై.. బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులుతో కలిసి కోలాటాలు, పాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ శ్రీ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రణీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటయ్య మాట్లాడుతూ.. స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మను నిర్వహించడం హర్షిందగ్గ విషయమన్నారు. ప్రకృతిలో లభించే పూలతో చేసిన బతుకమ్మను నిమజ్జనం చేయడం వల్ల నీరు కూడా శుద్ధి అవుతుందన్నారు. కాగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతోగానో ఆకట్టుకు న్నాయి. మంచిగా పేర్చిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప, సోనీ, మాణిక్యమ్మ, సువర్ణ రాజేశ్వరి, అనిత, సునీత, శ్రీదేవి ,రజిని, సంగీత, కల్పన, నాగలక్ష్మి, అనసూయ, పద్మ, పోషకులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి ఆటాపాటలతో కోలాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జీఎం.గోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లికుమార్, గౌరవ అతిధులు కనకరాజు, రాధిక, వనిత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏడి. అశోక్ రాజ్, విపిలు సంతోష్, తేజస్వి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

మునిపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లిలో, పెద్దచల్మెడలో, అంతారంలో, మునిపల్లి మండలంలో విద్యార్థులు ఘనంగా బతుకమ్మ సంబురాలు జరిపారు. విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో వచ్చి, రంగుల రంగుల పూలను తీసుకొచ్చి పసుపుతో గౌరమ్మను తీర్చి, బతుకమ్మలను పేర్చి కోలాటం నృత్యములతో ఆట పాటలతో ఆనందంగా గడిపారు.

జిన్నారం : మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరిపారు. విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ పండుగ ఆవశ్యకతను వివరిస్తూ పలు కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థి బృందం మానస,సునీల్ కుమార్, మమత, సౌందర్య, దీపిక, శోభ రాణి, అరుణ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల పాఠశాలల్లో కూడా విద్యార్థులు అధ్యాపక బృందం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.

న్యాల్‌కల్ : మండలంలోని మామిడిగి, మెటల్‌కుంటతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మ పాటలతో సందడి చేస్తూ ఉత్సాహంగా గడిపారు.కార్యక్రమాల్లో హెచ్ఎంలు అమరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రకళ, ఉపాధ్యాయులు సమియోద్దీన్, కాశీనాథ్, నవిత తదితరులు ఉన్నారు.

పుల్కల్ : మండల పరిధిలోని ముదిమాణిక్యం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను సుందరంగా పేర్చి.. విద్యార్థినిలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ ఆడారు. పల్లె సుద్దులు, జానపద గీతాలు పాడుతూ ఆనందంగా గడిపారు.

ఝరాసంగం : మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరిపారు. రంగురంగుల పేపర్లతో బతుకమ్మను పేర్చి ఆట పాటలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఖ్యాతిని చాటారు. విజ్ఞాన జ్యోతి మోడల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ బి నాగన్న, ప్రధాన ఉపాధ్యాయులు.బి శ్వేత,ఉపాధ్యాయులు సాయికుమార్, మల్లయ్య, శ్రావణి, నాగజ్యోతి, విద్యారాణి, లక్ష్మి, రోజా, స్రవంతి, ఈశ్వరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాయికోడ్ : మండల కేంద్రంలోని రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా జరిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను సుందరంగా పేర్చి విద్యార్థినిలు నూతన వస్త్రాలు ధరించి, వివిధ రకాల ఆట పాటలతో కోలాహలంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ కవనం పాండు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ : మండలంలోని పలు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాల్లో చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.























పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిర్గాపూర్



మండల పరిధిలోని లొంక తాండాకు చెందిన నారాయణ స్వామి భవానిమాత మాల ధరించి పడిపూజ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్, నాయకుడు పండరి నాయక్, హరినాయక్, శివాజీ, నరసింహులు, భక్తులు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కి, మరియంపూర్ గ్రామపంచాయతీలను ఎంపీడీవో రాజశేఖర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో అధికారుల పని తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీలో గల సమస్యలను, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ సెక్రటరీలు, గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాల పనితీరు గురించి జిల్లా అధికారులకు నివేదిక సమర్పించాలన్నారు.2025 సంవత్సరానికి గాను గ్రామాల్లో ఈజీఎస్ పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో గ్రామసభలు చేయగలిగే పనుల వివరాలు ప్రణాళికలతో సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయనతోపాటు ఎంపీఓ సురేష్ , గ్రామ సెక్రెటరీ రవి కుమార్ ఉన్నారు.

డీఎస్సీ పీఈటీలో జిల్లా టాపర్‌గా గాండ్ల రాజు

నవతెలంగాణ-చౌటకూర్



మండల కేంద్రానికి చెందిన గాండ్ల రాజు డీఎస్సీ (టీఆర్‌టీ) ఫలితాల్లో సంగారెడ్డి జిల్లాలోనే వ్యాయామ ఉపాధ్యాయ(పిఈటి)విభాగంలో మొదటి స్థానం సాధించాడు. ఈ సందర్భంగా రాజును గ్రామస్తులు అభినందిం చారు. కాగా గ్రామంలో ఇప్పటికే ఐదుమంది ప్రభుత్వ వ్యాయమ ఊపాధ్యాయులు ఉన్నారని.. ఇప్పుడు రాజుతో కలిపి ఆరుగురికి చేరిందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. ఇంతకు ముందు డీఎస్సీలో సెలెక్ట్ కాకపోవడంతో పుల్కల్ మోడల్ స్కూల్‌లో కాంట్రాక్టు పద్ధతిన పిఈటిగా పనిచేస్తూ.. పట్టుదలతో చదివి జిల్లా టాపర్ గా నిలిచినట్టు సంతోషం వ్యక్తం చేశారు.

జోగిపేట యువతికి డీఎస్సీలో ఐదో ర్యాంకు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణానికి చెందిన గూడెం నికిత డీఎస్సీ ఫలితాల్లో తెలుగు విభాగంలో సెకండరీ స్కూల్ అసిస్టెంట్‌గా జిల్లాలో ఐదో ర్యాంకు సాధించింది. తెలుగులో జిల్లాస్థాయిలో 78.03 మార్కులు సాధించింది. జిల్లాలో ఐదో ర్యాంకు సాధించడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది.

మాజీ ఎంపీపీ భర్తను పరామర్శించిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-కల్హేర్

తాజా మాజీ ఎంపీపీ గుర్రపు సుశీల భర్త అంజయ్యకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మోకాలి శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిర్గాపూర్ జెడ్పీటీసీ రాఘవరెడ్డి, సంగారెడ్డి జిల్లా సాగర సంఘం ప్రధాన కార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డిలు మంగళవారం నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి అంజయ్యను పరామర్శించారు. ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు. వారితో పాటుగా తాజా మాజీ ఎంపీపీ గుర్రపు సుశీల, ఎంపీపీ కుమారుడు జలంధర్ ఉన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డు పోచమ్మ బస్తీలో రూ.50 లక్షలు, 21వ వార్డు వెంకట్‌రెడ్డినగర్‌లో రూ.64 లక్షల మున్సిపాల్టీ సాధారణ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, అండర్ డ్రైనేజి పైపు లైన్ పనులకు మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి మంగళవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, కౌన్సిలర్లు బాచుపల్లి సంధ్యా జైపాల్ రెడ్డి,కె. జయమ్మ , ఎఇ కిష్టయ్య, సీనియర్ నాయకులు బాచుపల్లి జైపాల్‌రెడ్డి,వెంకీ,సంతోష్‌రెడ్డి, సోను, స్థానికులు తదితరులు వాసులుపాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా రాజయ్య ఏకగ్రీవం



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీపీఐ(ఎం) 7వ మహాసభలో పార్టీ మండల కార్యదర్శిగా కే.రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సింగూరు నీళ్లు మండలానికి తాగుకు ఇవ్వాలని అనే అనేక తీర్మాణాలను మహాసభలో ఆమోదించినట్టు చెప్పారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి కె. రాజయ్య, మండల కమిటీ సభ్యులుగా బాబురావు, నరసింహారెడ్డి, మైపాల్ రెడ్డి, ఆసిఫ్, అమృతమ్మ, ప్రవీణ్ ఎన్నికయ్యారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో మంగళవారం వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు పండ్లు, కోడి గుడ్లు పంపిణీ చేసినట్టు సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డి (వెంకన్న బాబు) ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేండ్లుగా మహిళా సంఘాలకు వయోవృద్ధులకు ఏదో ఒక కార్యక్రమం ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, ప్రధానోపాధ్యాయులు గ్రామ సంఘం అధ్యక్షురాలు సువర్ణ, వివో ఏ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జానియర్ కళాశాలలో స్వాగత సభ



నవతెలంగాణ-మునిపల్లి

బుదేరాలోని ప్రభుత్వ జానియర్ కళాశాలలో ప్రధానాచార్యులు శ్రీనివాస్ అధ్యక్షత మంగళవారం ఘనంగా స్వాగతసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలకు క్రమం తప్పకుండా రావాలని.. ప్రణాళికను తయారు చేసుకొని అలుపెరుగక చదవాలన్నారు. గెజిటెడ్ అధ్యాపకుడు, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెకరటరి ముద్ద సిద్ధారెడ్డి మాట్లాడుతూ.. 'విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమన్నారు. సంస్కారముంటేనే చదువు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ సుధాకర్, కె.మారుతి, కె.అబ్బయ్య కె. ఉదయ్ ప్రసాద్, రమేష్, సంజయ్, రవి, సిహెచ్.రవి, రమేశ్, హితేందర్ పాల్గొన్నారు.

బ్రిటిష్ పాలకులను ఎదిరించిన యోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన

నవతెలంగాణ-పటాన్‌చెరు



17వ శతాబ్దంలో బ్రిటిష్ పాలకుల అరాచకాలను ఎదిరించి వారి నియంతృత్వం పై కత్తి దూసిన మహాయోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం తుర్తి గ్రామంలో ముదిరాజ్ యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీర పాండ్య కట్ట బ్రహ్మన విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చాపలవల, మంగళ హారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మాట్లాడుతూ.. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అరాచకాలను, పన్ను వసూళ్లను ఎదిరించి కదన రంగంలోకి దూకి పోరాడిన మహావీరుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన అని కొనియాడారు. మొదటి ఇంగ్లీష్ సైన్యాధిపతి అలాన్ దొర పెద్ద సైన్యంతో కోటపై యుద్ధానికి వస్తే వారిని తరిమి కొట్టి ఓడించిన ఘనత వీర పాండ్యన్ సొంతమన్నారు. అలాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ఆ వీరుడు ధైర్యసహసాలను పునికి పుచ్చుకొని నేటితరం యువత ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ నాయకులు పిట్టల వంశీ, నేమురి నరేష్, కథలాపూర్ ముదిరాజ్ మండల అధ్యక్షులు నర్సయ్యపల్లి మధు,మాజీ సర్పంచ్ కొలకాని శేఖర్, మక్కం గంగబుమయ్య, ఆంజనేయులు,మక్కం భాస్కర్, పిసారి సురేష్,లక్ష్మణ్, రాజేష్,మునిరాజ్, యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దసరాకు ఊరెళ్తున్నారా.. జరభద్రం

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



'దసరా పండుగను పురస్కరించుకొని స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలామంది సొంత గ్రామాలకు కానీ, ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. కాబట్టి ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి. ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. దసరా పండుగ వేల దొంగతనాల నియంత్రణ కోసం జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలన్నారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని.. రోడ్లపై నిలుపొద్దన్నారు. ఊళ్ళకు వెళ్లే వారు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలని సూచించారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పొద్దన్నారు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్‌లాక్‌తో పాటు వీల్‌లాక్ వేయాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. సీసీ కెమెరాలను ఇంటర్నెట్‌కు అనుసంధానం చేసి మొబైల్ నుంచే ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందన్నారు. ఇండ్లలో నుంచి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్ తప్పనిసరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రతలు పాటించాలన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలన్నారు. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్‌లు సెల్ ఫోన్‌లలో ఉంచుకోవాలన్నారు. అనుమానాస్పదంగా వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్‌కు గానీ సంబంధిత పోలీస్ అధికారులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రయాణాల్లో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకొని, సంతోషకర వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సూచించారు.

దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

మండల వ్యాప్తంగా చాలా రోడ్లు పూర్తిగా దెబ్బతిని ఏండ్లుగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని.. వెంటనే ఆ రోడ్లన్నింటికీ మరమ్మతులు చేయించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) శాఖ మహాసభను మంగళవారం నిర్వహించారు.ఈ మహసభలో ముందుగా ఇటీవలే మృతి చెందిన సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి, బెంగాల్ మాజీముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మండలంలోని తాటిపల్లి నుంచి క్యాసారం వెళ్లే రోడ్డు, మునిపల్లి చౌరస్తా నుంచి భూసారెడ్డిపల్లి వెళ్లే రోడ్డు, మునిపల్లి నుండి చందాపూర్ వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని పదేండ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాన్నారు. ఈ రోడ్లన్నింటకీ వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. కంకల్, మునిపల్లి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. అందరికీ వెంటనే ఇండ్ల సర్టిఫికెట్లు ఇవ్వాలని, మండలంలో విద్యావ్యవస్థలో జరిగిన అక్రమాలను వెంటనే అరికట్టి బాధ్యులపై తగిన చర్య తీసుకోవాలని, బుదేరా, లింగంపల్లి, కంకోల్ గొర్రెగట్టు, గోప్లారం గ్రామాల్లో అక్రమ వెంచర్లపై, చర్యలు తీసుకోవాలని,లింగంపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించాలని, సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పనులు పూర్తిచేసి మండలంలోని రైతులందరికీ సాగుకు నీరు అందించాలని,రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ఎవరెస్ట్ కంపెనీ నుంచి వస్తు న్న వ్యర్థజలాలను, అక్రమ కాలుష్యాన్ని అరికట్టి మండల ప్రజలను కాపాడాలని, ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని, పెన్షన్లు, కొత్త రేషన్‌కార్డులు వెంటనే ఇవ్వాలని, తక్కడపల్లి, బోడపల్లి బిర్జీలను వెంటనే నిర్మించాలని, భూమిలేని నిరుపేదలందరికీ వెంటనే ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని మహాసభలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో నాగేష్, నర్సింలు, కుమార్, గోవిందు, నర్సింలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల చందుకు కన్నీటి వీడ్కోలు

- సంతాప సూచకంగా దుకాణాల బంద్
- అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మెన్‌లు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మెన్ లావణ్య భర్త చందు అనారోగ్యం గత కొన్ని రోజులుగా హైదరాబాద్లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అయితే జహీరాబాద్ పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో మంగళవారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు, మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ముత్యాల చందు మృతికి సంతాప సూచకంగా జహీరాబాద్ పట్టణంలోని స్వర్ణకారులు, వస్త్ర వ్యాపారులు దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు ముత్యాల చందు భౌతికకాయానికి నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్, డీసీఎంఎస్ చైర్మెన్, బీఆర్ఎస్, కాంగ్రెస్‌నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ మహంకాళి శుభాష్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మెన్ మహమ్మద్ తంజీం, అల్లాడి నర్సింలు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

డీసీఎస్ నుంచి ఏఈఓలను తప్పించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



డీసీఎస్‌ల నుంచి ఏఈఓలను తొలగించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన రైతునేస్తం కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఈవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారన్నారు. 'డిజిటల్ క్రాప్ బుకింగ్'తో ఏఈఓలపై తీవ్ర పనిభారం పడుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో డీసీఎస్ పైలట్ ప్రాజెక్టులో చేసినప్పుడే వివిధ జిల్లాల్లో ఏఈఓలు గాయాల పాలవడం, కరెంట్ షాక్‌తో మృతి చెందారన్నారు. కాబట్టి డీసీఎస్ నుంచి ఏవోలను తొలగించాలని వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో లాగా మన తెలంగాణలో కూడా ప్రైవేటు ఏజెన్సీలతో డీసీఎస్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సలహాదారు ప్రవీణ్ కుమార్, నాయకులు రాజు, వీరేందర్, మనోహర్, స్రవంతి, శివప్రియ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవపై అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కు పాటుపడాలన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా తయారు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు కౌన్సిలర్లు చంద్రయ్య గోపాలమ్మ, నరసింహారాజు, మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు రఘురాంరెడ్డి, ప్రదీప్, అలీ, నారాయణా, ఆర్వో నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అసభ్యకర పోస్టు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్

నవతెలంగాణ-తూప్రాన్



బీఆర్ఎస్ నాయకులు సంస్కారం మరిచి బీసీ మంత్రి కొండ సురేఖ పై అసభ్యకర మైన పోస్ట్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మహిళా నాయకులే లక్ష్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పనిచేస్తుందని, తెర వెనుక నడిపిస్తున్నది కేటీఆర్, హరీష్ రావు లే అని అన్నారు. ఆనాడు సీతక్క, జీహెచ్ఎంసి మేయర్ పై ట్రోల్ చేసిన బిఆర్ఎస్ నాయకులు, నేడు కొండా సురేఖ పై అసభ్యకర పోస్టులు పెట్టడం దారుణమన్నారు. అసభ్యకర పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మహిళల గౌరవాన్ని కాపాడేలా ప్రతిపక్ష నాయకులు వ్యవహరించాలని,లేనియెడల రానున్న రోజుల్లో మహిళలే బీఆర్ఎస్ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

1వ వార్డులో నూతన వీధిలైట్లు ఏర్పాటు

నవతెలంగాణ-తూప్రాన్



పురపాలక సంఘ పరిధిలోని 1వ వార్డులో గత నాలుగేళ్లగా వీధిలైట్లు ఏర్పాటు చేయవలసిందిగా మొరపెట్టుకున్నా అప్పుడు న్న పాలకులు పట్టించుకోకపోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యా మని, 1వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి అజార్, షారుక్‌లతో కలిసి సమస్య ను చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణకు వివరించగా వెంటనే స్పందించి, వీధి లైట్‌ను ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది వీధి స్తంభాన్ని, లైట్స్‌ను ఏర్పాటు చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్ పర్సన్‌కి వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ..

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని రేగుల ఎల్లవ్వ (70) నిజాంపేట గ్రామస్తులు సోమవారం ఉదయం 10 గంటలకు ఇంటికి తాళం వేసి తన కూతురి ఇంటికి వెళ్లి తిరిగి మంగళవారం ఉదయం 7 గంటలకు ఇంటికి రాగా గుర్తుతెలియని వక్తులు తన ఇంటికి తాళం పగలగొట్టి ఇంట్లో గల 20 తులాల వెండి, బంగారు కమ్మలు, మాటీలు రెండు తులాలు, నగదును అపహరించారని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామనీ నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

డీఎస్సీలో ఒకే వ్యక్తికి రెండు ఉద్యోగాలు



- పీఈటీలో జిల్లా ప్రథమ, జిల్లా పీడీలో ద్వితీయం

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీలో ప్రకటించిన ఉద్యోగాల్లో ఒకే వ్యక్తికి రెండు ఉద్యోగాలు, మరొక వ్యక్తి హిందీలో జిల్లా మొదటి స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో మెదక్ మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన శెగ్గారి వెంకటకృష్ణ గౌడ్ రెండు ఉద్యోగాలు, మరో వ్యక్తి సర్దన గ్రామానికి చెందిన అబ్దుల్ సమీ రెండు ఉద్యోగాలు సాధించారు. వెంకట కృష్ణ గౌడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో మెదక్ జిల్లా ప్రథమ స్థానంలో, ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో మెదక్ జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచారు. మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన గుల్లకుంట రవి ఎస్జీటీలో ఉద్యోగం సాధించారు. డీఎస్సీలో విభాగాల్లో సాధించడం పట్ల మండల, జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

చిరుతపులి దాడిలో మేక మృత్యువాత



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

చిరుతపుడి దాడిలో మేక మృత్యువాత చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ శివారులో గ్రామాని కి చెందిన ఎరుకల గంగారాం రోజువారీ గా మేకలను బూరుగుపల్లి గ్రామ శివారులో చిరుత పులి మేకల మందపై దాడి చేయడంతో మేక మృత్యువాత చెందిందని బాధితులు తెలిపారు. గత 15 రోజుల నుంచి చిరుత పులి తన పిల్లలతో శివారు ప్రాంతంలో సంచరిస్తుందని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు మేకల మందపై దాడి చేసిన చిరుత పులి ఘటన సమాచారం జిల్లా అధికారులకు ఫారెస్ట్ వాచర్ శ్రీను నాయక్ తెలిపారు. అధికారులు స్పందించి ఆర్థిక సాయం అందించాలని యజమాని గంగారాం ప్రభుత్వాన్ని కోరారు.

నక్షత్ర యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిరుదొడ్డి



ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో గాయాలైన మహిళకు అల్వాల గ్రామం చెందిన నక్షత యూత్ ఆధ్వర్యంలో రూ.13500 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన గజరాణి అనే మహిళ ఆయా గా పనిచేస్తున్న వ్యక్తి ప్రమాదశత్తు యాక్సిడెంట్ కావడంతో ఇబ్బంది పాలయింది . రెక్క ఆడుతే గానీ డొక్కాడని స్థితిలో కుటుంబం కొనసాగుతుంది. కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఇలా అవ్వడంతో కుటుంబం రోడ్డున పడినట్టు అయింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్దేశంతో నక్షత యూత్ ముందుకు రావడంతో గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు

కట్కూరు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను మంగళవారం స్కూల్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ప్రతిమలు ఒక్క దగ్గర పెట్టి ఆటపాటలతో గంతులేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేందర్, తిరుపతి, సారయ్య, శ్రీనివాస్, సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలి

నవతెలంగాణ-రాయపోల్



సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని విద్యార్థులకు గుర్తు చేయడం పాఠశాల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవడంలో భాగంగా దౌల్తాబాద్ మండలంలోని మల్లేశం పల్లి ప్రాథమిక పాఠశాల, చతుర్వేద టాలెంట్ స్కూల్ సూరంపల్లి పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ.. తంగేడు, గునుగు, చామంతి తోపాటు తీరొక్క పూలతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. చిన్నారి విద్యార్థులకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు యశోద, చతుర్వేద పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన వైస్‌చైర్మెన్ సర్దార్ ఖాన్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ జాఫర్‌ఉల్లా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ మంగళవారం హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్ లో ఆయనను పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, సీనియర్ నాయకులు షాహిద్ తదితరులు పరామర్శించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు టాస్క్‌ఫోర్స్ కమిటీలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలీఘనపూర్





జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలని, ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పటిష్ఠ పర్యవేక్షణకు టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా జిల్లాలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వివోలు, టీఎస్ సీఎస్ చైర్మెన్లు, సీఈఓలు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షులు, ట్రాన్స్ పోర్ట్, కాంట్రాక్టర్స్, వ్యవసాయ శాఖ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 387 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, ఐకేపీ ద్వారా 101 కొనుగోలు కేంద్రాలు, ఫ్యాక్స్ ద్వారా 267, డీఎం సీవీల్ సప్లై 07, ఎఫ్ పీఓ 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సన్న రకం 44,534 హెక్టార్లలో సాగు చేసినట్లు, 57,432 హెక్టార్లలో దొడ్డు రకం సాగు, జిల్లాలో 04 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ మూడో వారం నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ఒక్క లక్ష గన్ని బ్యాగ్స్ అవసరం ఉంటాయని,109 రైస్ మిల్లులకు గాను 66 మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 43 మిల్లులకు 1లక్ష 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు వస్తుందని అంచనా వేశామన్నారు. ఇతర జిల్లాలకు 02 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరుగుతుందన్నారు. సరిపడ వాహనాలను, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా, ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్ల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320వేలు, సాధారణ రకానికి రూ.2300వేలు నిర్ణయించినందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డీఎం సీవీల్ సప్లై హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డీసీఓ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైర్‌పర్సన్, కౌన్సిలర్లను గౌరవించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్



మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మహిళా చైర్ పర్సన్, కౌన్సిలర్లను గౌరవించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా చైర్ పర్సన్, కౌన్సిలర్లను అవమానపరిచే విధంగా మాట్లాడిన మున్సిపల్ మాజీ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్ పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు వచ్చి, ప్రజా సమస్యలపై మాట్లాడాలన్నారు. అనుభవం లేని, అసమర్ధ చైర్ పర్సన్ అని సంబోధించడం సరికాదన్నారు. శానిటేషన్ పారిశుద్ధ్య అవుట్ సోర్సింగ్ కార్మికులను బెదిరించడాన్ని తప్పుపట్టారు. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మెన్ కమిషనర్ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని హెచ్చరించారు. రవీందర్ గౌడ్ సమయానికి వచ్చి సమావేశంలో హాజరై ప్రజా సమస్యలపై మాట్లాడాలన్నారు.ఏ మీటింగ్ రాకుండా 5వ మీటింగ్‌కు వచ్చి, ఇంత రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసంమన్నారు. అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేయమన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, లక్ష్మీబాయి నర్సోజి, చింత రవీందర్ రెడ్డి, కుమ్మరి ప్రియాంక రఘుపతి, బానోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఏర్పాట్లకు ఆదేశాలు

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్



మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సర్వ సభ్య సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జ్యోతి కృష్ణ మాట్లాడుతూ.. కౌన్సిల్ ఎజెండా అంశాలు బతుకమ్మ పండగ సందర్భంగా స్థానిక తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ మెట్లకు కలరింగ్ చేసి, క్లీనింగ్, సౌండ్ సిస్టం, లైటింగ్ మొదలగునవి ఏర్పాట్లు చేయాలని తీర్మానించామన్నారు. అనంతరం దసరా పండగ సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆనవాహిక జెండా ఆవిష్కరణ కార్యక్రమం లైటింగ్‌తో పాటు తదితర ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కూడా దసరా పండుగ రోజు జరిగే కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో పాత మాన్ హెూల్స్ రిపేరు చేసి, ఓపెన్ డ్రైనేజీలపై స్లాబ్ వేయాలని, మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో రామాలయం వద్ద గతంలో పాత డంపు యార్డు వద్ద ఉన్న షెడ్డుకు వేసిన ఐరన్ రాడ్స్ తుప్పు పట్టినందున, ఆ షెడ్డు మిగిలిన పని పూర్తి చేసి రేకుల షెడ్డు ఏర్పాటు చేసి, ఆ షెడ్డును శ్రీ సీతారామాలయం కమ్యూనిటీ హాల్‌గా చేయుట గురించి కౌన్సిల్ సమావేశంలో తీర్మానించామన్నారు. సమావేశంలో వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు రాముని గారి శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, చింత రవీందర్ రెడ్డి, పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, కుమ్మరి ప్రియాంక రఘుపతి, బానోతు రాజులతో పాటు పలు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, హాజరయ్యారు

ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం, ఎలాంటి పైరవి లేకుండా పోలీస్ సేవలు వినియోగించుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్ఐ, సీఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి ఆదేశించారు. ప్రజల సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అని తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో ఏఈఓల నిరసన

నవతెలంగాణ-చేగుంట



వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం మూలంగా మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జీలతో మంగళవారం మండల కేంద్రం రైతు వేదిక వద్ద నిరసన చేపట్టారు. డిజిటల్ క్రాప్ సర్వే ఆప్ విధానంలో ఉన్న సమస్యల గురించి గత వారం రోజులుగా వ్యవసాయ విస్తరణ అధికారులు తెలియ చేసిన సమస్యలను రాష్ట్ర ఉన్నత అధికారులు పరిష్కరించక పోవడం వలన, జిల్లాలో పని చేస్తున్న 76 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను విధులకు హాజరు కాని విధంగా చేసినందుకు నిరసన తెలియజేశారు. సెప్టెంబర్ 27,28,30 తేదిల్లో విధులు సక్రమంగా నిర్వహించిన కూడా రాష్ట్ర ఉన్నత అధికారులు కేవలం ఈడీసీఎస్‌యాప్ డౌన్లోడ్ చేయనందుకు మొత్తం విధులకి హాజరు కానట్టుగా పరిగణించిన సందర్భంగా రాష్ట్ర జేఏసీ (వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం) పిలుపు మేరకు మండల కేంద్రం ఉన్న రైతు వేదికలో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జిలతో హాజరు అయ్యి నిరసన తెలియ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నత అధికారులు స్పందించి డిజిటల్ క్రాప్ సర్వేలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ఆధారంగా ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ విధానాన్ని అమలు చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా మెదక్ వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షులు అశోక్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు మాధవి, శోభారాణి, కల్యాణి, రేణుకా అన్ని క్లస్టర్‌ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

ఎంఈఓను సన్మానించిన పీఆర్టీయూ నాయకులు

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



నూతన మండల వనరుల కేంద్రం ప్రారంభించిన సందర్భంగా మండల విద్యాధికారి నాచారం మధుమోహన్‌ను పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌లో ఎంఈఓ మధుసూదన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మధుసూదన్ మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ హవేలీ ఘనాపూర్ శాఖ మండల అధ్యక్షులు ఆర్.సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా బాధ్యులు శ్రీహరి, శ్రీనివాస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి ఆదర్శంగా మంచినీటి సహాయకులు

నవతెలంగాణ-చేగుంట



గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్లైన్లు చిన్నచిన్న రిపేర్లు వస్తే అక్కడే చేసుకోవాలని, గ్రామానికి ఆదర్శంగా మంచినీటి సహాయకులు నిలవాలని డీపీఓ యాదయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎంబీ ఇంట్రా) సంపత్ కుమార్‌లు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మిషన్ భగీరథ శాఖ - మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మిషన్ భగీరథ ఏఈఈ దివ్యశ్రీ నిర్వహించారు. యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాలలో మిషన్ భగీరథ పైప్లైన్లు పగలడం, కొత్త కలెక్షన్లు ఇవ్వడం, ఇలా ఎన్నో చిన్నచిన్న రిపేర్లు ఈ శిక్షణ తరగతులలో నేర్చుకుని, మన పనిని మనమే చేసుకుందాం అన్నారు. శిక్షణలో చిన్న చిన్న మెకానికల్ పనులు నేర్చుకొని వాటికి అయ్యే ఖర్చులను మనమే ఉపయోగించుకుంటే ఎంతో మేలని అన్నారు. ఈ కార్యక్రమం 4 రోజులు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ హాజరై ఈ శిక్షణలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీడీవో చెన్నారెడ్డి, నార్సింగ్ ఎంపీడీవో ఆనంద్, ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ దివ్యశ్రీ, నార్సింగ్ ఏఈ స్వప్న, గ్రిడ్డు అధికారి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

నవతెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి బీఎస్సీ ఎంపీసీ, బీ జెడ్ సీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించబడిందని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కళాశాలలో గల వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు క్రమ శిక్షణాయుతమైన విద్య అత్యవసరమని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడంలో తమ కళాశాల అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయము, జిమ్, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ మొదలైన అంశాల గురించి అధ్యాపకులు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, అకడమిక్ సమన్వయకర్త డాక్టర్ శరత్ రెడ్డి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, నరేందర్, డాక్టర్ నాగేందర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ విశ్వనాథం, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వామనమూర్తి, సుధారాణి, నిదర్శిని, అంజయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

దూర విద్య ప్రవేశాల గడువు పొడిగింపు

నవతెలంగాణ-మెదక్ టౌన్

డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వివిధ యూజీ కోర్సుల్లో అడ్మిషన్లకు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హుస్సేన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్ష పాసైన అభ్యర్థులు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం కళాశాల అధ్యయన కేంద్రమును సంప్రదించి, ఫీజును చెల్లించి అడ్మిషన్ పొందవచ్చునన్నారు. విద్యార్థులకు అడ్మిషన్ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు, దూరవిద్య విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమల రెడ్డిని (7382929698) సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, వారి విద్యాభ్యాసంలో కీలకమైన ఈ అవకాశాన్ని వృథా చేసుకోవద్దని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడుతున్న మైనంపల్లి

నవతెలంగాణ- గజ్వేల్



నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు లేవనెత్తుతున్న కేటీఆర్, హరీశ్‌రావుల మీద అహంకారంతో అడ్డగోలుగా మైనంపల్లి మాట్లాడుతున్నాడని గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మైనంపల్లి మీడియాలో ప్రాతినిధ్యం కోసమే నోటికి ఏది వస్తే అది మాట్లాడి చిల్లరగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రజల మీద ప్రేమముంటే ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అభివృద్ధి చేపట్టాలి కానీ ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద ఉద్దేశ్య పూర్వకంగా అవాకులు చేవాకులు పేల్చినంత మాత్రాన ప్రజలు హర్షించరనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద ఏది పడితే అది నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజల్లో పలుచన య్యేది మైనంపల్లి మాత్రమే అన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించింది ఇక్కడ లక్షలాది ఎకరాల బీడు భూములకు నీళ్ల ఇచ్చేందుకని దాని ఫలితాలు కూడా ప్రజల అనుభవంలో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిర్వాసితుల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మిగిలిపోయిన ప్యాకేజీలే కానీ ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజానీకం అంతా ఏమిచ్చినా కూడా నిర్వాసితుల త్యాగానికి వెలకట్టలేమని అన్నారు.

ఎస్జీఎఫ్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎంజెపీ విద్యార్థులు



నవతెలంగాణ-రాయపోల్

స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల పేరును నిలబెట్టడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు స్వప్న అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రం ఎంజేపి పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడలలో ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులు వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. సంగారెడ్డిలో అథ్లెటిక్ అండర్-19 విభాగంలో 6 గురు, నారాయణఖేడ్‌లో రెజ్లింగ్ అండర్ -14, అండర్ -19 విభాగంలో 4గురు విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అలాగే అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహించిన క్రీడా పోటీలలో 15 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సాయి కృష్ణ, బసవరాజ్, డాంబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొండా సురేఖ పై పోస్టులు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ -నంగునూరు

కొండా సురేఖ పై , మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టే వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నాయకులు ఎం.డి.ఇమ్రాన్‌డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖను బీఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఒక ఆడపడుచు మహిళా అని చూడకుండా నోటికి వచ్చిన విధంగా విమర్శలు చేయడం, మాట్లాడం సిగ్గుచేటని తెలియజేశారు. మంత్రిగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని చెక్కుల పంపిణీ చేస్తే అభ్యంతరం ఏంటో సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రశ్నించారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను, మంత్రుల జోలికి వస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడె అశోక్, బడుగు సదానందం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
బుధవారం | 02 అక్టోబర్ 2024 | www.navatelangana.com

క్రికెట్లో ప్రతిభ చూపుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో అండర్ 14 విభాగంలో ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి జస్వంత్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి, తన ప్రతిభను చాటాడు. ఈనెల 29న హైదరాబాదులోని ఉప్పల్లో జాతీయస్థాయి క్రికెట్ విభాగంలో జస్వంత్ అనూహ్య ప్రతిభ చాటి, లీగ్ దశలో ఆంధ్రప్రదేశ్ పై 25 పరుగులు ,మూడు వికెట్లు తీసుకోగా, మధ్యప్రదేశ్ పై ఐదు వికెట్లు తీసి తెలంగాణ జట్టును సెమీఫైనల్ కు చేర్చుటలో కీలకపాత్ర పోషించాడు. సెమీఫైనల్ లో చెన్నై జట్టుపై ఏడు వికెట్లు తీసి తెలంగాణ జట్టును ఫైనల్ కు చేర్చాడు. ఫైనల్ మ్యాచ్లో 25బంతుల్లో 65 పరుగులు చేసి, బౌలింగ్ లో మూడు వికెట్లు తీసి ముంబై జట్టుపై తెలంగాణ జట్టును విజయతీరాలకు చేర్చాడు. రెండుసార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎన్నికై రూ.3 వేల, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎన్నికై, రూ.5 వేల బహుమానాన్ని పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి జస్వంత్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎం. గీతాదేవి, జీ .తిరుపతిరెడ్డి, వెంకటరమణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ ,శ్రీదేవి, దుర్గయ్య ,రాజకుమార్, రాజమోహన్ గౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఆర్డీఓ బన్సీ లాల్

నవతెలంగాణ-వర్గల్



భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని గజ్వేల్ ఆర్డీఓ బన్సీ లాల్ అన్నారు.ఈ మేరకు మండలంలోని టీజీఐఐసీ వద్ద గత 8 రోజులుగా భూ నిర్వాసితులు చేస్తున్న ఆందోళనకు స్పందించి, ఆయన భూ నిర్వాసితులను కలసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిర్వాసితులకు రావలసిన పరిహారం వచ్చేలా చూస్తామని, ఇంటి స్థలాలను గుర్తించి పొజిషన్ చూపెడతామని అన్నారు. అర్హుల కోసం సమగ్ర సర్వే చేపట్టి అందరికీ పరిహారం అందేలా చూస్తామని, నిర్వాసితుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పురుషోత్తం రెడ్డి, తహసీల్దార్ బాలరాజు, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, టీజీఐఐసీ మేనేజర్ దుర్గాప్రసాద్, ఈఓ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-గజ్వేల్



మోదీ జన్మదిన సందర్భంగా మంగళవారం సరస్వతి శిశు మందిరిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాకులు డాక్టర్ నరేష్ బాబు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు వచ్చి వైద్యం సద్వినియం చేసుకున్నారని తెలిపారు. ఈ శిబిరంలో 64 మందిని పరీక్షించినట్లు వారికి ఔషధాలు అందజేసి, 20 మందికి మధుమేహం నిర్ధారణ చేశామన్నారు. హిమోగ్లోబిన్ పరీక్షలు 16 మందికి చేశామని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్య నిపుణులు పద్మజ్యోతి, మంజుల, వైద్యులు సాయినాథ్ రెడ్డి, నరేష్ బాబు, పున్నం చందర్, మైపాల్, శివకుమార్, రామకృష్ణ, స్రవంతి, తదితరులు వైద్యులు సేవలందించారన్నారు.

శివారు వెంకటపూర్ గ్రామాన్ని సందర్శించిన మర్కుక్ ఎస్ఐ

నవతెలంగాణ -మర్కుక్



మండల పరిధిలోని శివారు వెంకటపూర్ గ్రామాన్ని మంగళ వారం ఎస్ఐ దామోదర్ సందర్శిం చారు. ఈ మేరకు ప్రజల రక్షణ , సెన్సాఫ్ సెక్యూరిటీ , సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలనీ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ , మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దనీ మర్కుక్ సూచించారు. అనంతరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. ఎన్నికల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామస్థులు, తదితరులున్నారు

సీడ్ బాల్స్ చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సీడ్ బాల్ చేసిన విద్యార్థులకు ప్రోత్సాహంగా మంగళవారం 140 మంది విద్యార్థులకు స్కేల్, చాకుమార్, పెన్నులు, పెన్సిల్స్ అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలతో చేయించడం వలన వారికి చెట్లు పెంచాలనే ఉద్దేశం, ప్రకృతిని కాపాడాలన్న ఆలోచన వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి తన పుట్టినరోజున చెట్లు నాటాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంప కృష్ణమూర్తి, నేతి వేణు కుమార్, రీజన్ చైర్మెన్ మంకాల శ్రీనివాస్, జోన్ చైర్మెన్ చింత రాజేంద్రప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, హరి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని మంగోల్ ప్రాథమిక పాఠశాలలోని 100 మది విద్యార్థులకు క్రీడా దుస్తులను స్థానిక మాజీ గ్రామ సర్పంచ్ పులోజి కిరణ్ కుమార్ చారి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి మండల ఇన్చార్జి ఎంఈఓ బచ్చల సత్తయ్య , కొండపాక మండల ఎంఈఓ శ్రీనివాస రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అంగడి బజార్ ఇంటి యజమానుల సంఘం అధ్యక్షుడిగా నాగరాజు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ ఏరియాలో ఉన్న ఇంటి యజమానులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి యజ మానుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులుగా పుర్మ సంజీవరెడ్డి, అధ్యక్షులుగాఉప్పల నాగరాజు, కార్యదర్శిగా చారగొండ మల్లారెడ్డి, కోశాధికారిగా బచ్చు రమేష్‌ను ఎన్నుకున్నారు.

గాంధీ బోధనలే ప్రపంచానికి సన్మార్గం

- ప్రముఖ చిత్రకారులు రుస్తుం

నవతెలంగాణ-సిద్దిపేట



గాంధీ బోధనలే ప్రపంచానికి సన్మార్గం అని ప్రముఖ చిత్రకారులు రుస్తుం అన్నారు. ఈ మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో మహాత్ముని మార్గం మానవజాతికి సన్మార్గం చిత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్ముడు లేని స్వాతంత్ర్య భారత దేశాన్ని ఊహించలేమని, అతడు నమ్మిన సత్యమేవ జయతే ప్రతిపాదించిన అహింస, సత్యాగ్రహం దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబినారుస్తుం, మొహ్మద్ సాధిక్, ఎండీ రహీం, తదితరులు పాల్గొన్నారు.

హరి బ్రహ్మంను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి పంగ హరి బ్రహ్మం 2024 డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించి పీఈటీ ఉద్యోగం పొందాడు మంగళవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొనమల్ల రాములు, ఉపాధ్యా య బృందం కలిసి హరిబ్రహ్మం ను శాలువాతో సన్మానించారు.

బాలమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట



బాలమ్మ కుటుంబానికి అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బదనపురం బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి, రూ.2 వేలు ఆర్థిక సాయం అందించి, మృతదేహానికి నివాళి అర్పించారు. ఆయన వెంట నాయకులు బండారు స్వామి గౌడ్, బెజ్జనమైన శ్రీనివాస్, ఎర్రోళ్ల చంద్రం, సుతారి రాంబాబు, శంకర్, స్వామి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి

నవతెలంగాణ-వర్గల్



రోడ్డు ప్రమాదంలో చిరువ్యాపారి మృతి చెందిన సంఘటన మండలంలోని గిర్మాపూర్ శివారులో జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు మండలం బైలంపూర్ గ్రామానికి చెందిన పూసల క్రిష్ణ (50) ద్విచక్ర వాహనంపై తినుబండారాలకు సంబంధించిన చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం క్రిష్ణ సీతారాంపల్లి నుంచి గిర్మాపూర్ వైపు వెళ్లే రోడ్డు వద్ద అకస్మాత్తుగా అజాగ్రత్తతో వచ్చినటువంటి బొలెరో వాహనం ఢీకొట్టడంతో తీవ్రమైన గాయాలయి రక్తపు మడుగులో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పుష్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గౌరవరం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట



ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట మున్సిపాలిటీలోని రంగధాంపల్లి పరిధిలో గల మారుతీ నగర్ వెంచర్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొబైల్ ఫోన్ లో ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా అప్లోడ్ ప్రక్రియ గురించి జిల్లా కలెక్టర్ అడగ్గా, మారుతీ నగర్ వెంచర్ గల 175 స్క్వేర్ యార్డు విస్తీర్ణం గల ఒక ఓపెన్ ప్లాట్ అక్కడ లోకేషన్ తో అప్లోడ్ చేసే విధానం గుర్చి క్లుప్తంగా అధికారులు వివరించారు. స్టేప్ బై స్టేప్ కన్వర్షన్, అప్లికేషన్ చార్జీల గుర్చి అడిగారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పలు విభాగాలు పూర్తి చేయడానికి సర్వర్ ప్రాబ్లమ్, ఓపెన్ ప్లాట్ ఓనర్ సరిగ్గా రెస్పాన్స్ ఇవ్వకపోవడం, ఇతరత్రా ఇబ్బందుల వలన ఆలస్యం అవుతుందని, లోకేషన్ లోనే ఫోటో తిసి అప్లోడ్ చేస్తేనే యాప్ లో అప్లోడ్ అవుతుందని కలెక్టర్ కి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సిద్దిపేట మున్సిపాలిటీ లో సూమారు 10 వెంచర్లలో దాదాపు 32వేల ప్లాట్స్ అప్లికేషన్లు ఉన్నాయని, సిబ్బంది కోరత వలన ఆలస్యం అవుతుందని, మ్యాన్ పవర్ పెంచి వారికి ఎల్ఆర్ఎస్ ట్రెనింగ్ ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయడానికి నా తరపున నుంచి ఎలాంటి సహకారానికైన సిద్ధం అని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎల్అర్ఎస్ యాప్‌లో చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అందరు అధికారులు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూడా డీటీసీపీఓ వందనం, మున్సిపల్ టీపీఓలు నస్రీన్ బాను, దేవరాజు, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బావా బామ్మర్దుల భరతం పడతాం !

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-గజ్వేల్



బావ బామ్మర్ది డ్రామాలాడుతున్నారు. వారిద్దరి భరతం పడతాం అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం మల్లన్న సాగర్ నిర్వాసితులతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైడ్రాతో అక్రమ కట్టడాల ఇళ్లను ప్రభుత్వం కూల్చుతంటే బాదితుల వద్దకు వెళ్లి ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ప్రాజెక్టులతో బావ బామ్మర్దులు ఎందరి కొంపలు కూల్చారో గుర్తు చేసుకోవాలన్నారు. నిర్వాసితుల ఉసురు తలిగి నాశమైపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్‌లో పేదల ఇళ్లను కూల్చిన గత ప్రభుత్వం..కానీ ఇప్పుడు హైదరాబాదులో అక్రమ కట్టడాలకు మరోచోట డబుల్ బెడ్ రూమ్ ఇల్లు చూపించి తరలిస్తున్నమన్నారు. పదేళ్ల పేదల రక్తాన్ని పీల్చుక తిన్నారని మండిపడ్డారు. నా ఆస్తి పాస్తులు ప్రజలకు పంపిణీ చేస్తానని నా కొడుకు ఎమ్మెల్యే ఆయనకున్న ఆస్తితో బతకగలరని పేర్కొన్నారు. కేసీఆర్ ఆస్తులు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పిరిక పందల్లా బావ బామ్మర్దులు మాట్లాడుతూ ప్రజలను రెచ్చ గొడుతున్నారన్నారు. బావా బామ్మర్దులు పిచ్చి వేషాలు వేస్తే సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల ప్రజలు మిమ్ములను తరిమి కొడతారని కొట్టేలా చేస్తామని హెచ్చరించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ, రాష్ట్ర నాయకులు ఎలక్షన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకే, వారి సమస్యలపై నిరంతరం పోరాడానికి రానున్న కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌లో విస్తృతంగా పర్యటించి పలు ప్రయివేటు, ప్రభుత్వ కళాశాల బృందంతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు పలకాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా పర్యటిస్తూ ఓటు నమోదు పై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గజ్వేల్‌లో పట్టబద్దులను సుమారు 2వేల మందిని కలిసి ఓటు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.

యాసంగిలో వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండలంలోని రైతు వేదిక తీగుల్ యందు రైతు సోదరులకు యాసంగిలో వేరుశనగ సాగులో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను శాస్త్రవేత్త డాక్టర్ రామిరెడ్డి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం వారు శ్రవణ దృశ్యం మాధ్యమం ద్వారా రైతు సోదరులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, సమత, భాను ప్రకాష్, ఖలీల్, కృష్ణమూర్తి, కిరణ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం రాధిక, వసంతరావులు తీగల్ గ్రామంలోని వరి పంటను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుంచి ఈనిక దశ వరకు ఉందని ఈ సమయంలో తెల్ల కంకులు రాకుండా కార్బాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రా. లేదా ప్రోపినో ఫాస్ 2 మి. లీ లేదా క్లోరాం ట్రానిలిప్రోల్ 20 ఎస్ పి 0.4 మి. లీ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే వరిలో ఆకు ముడత నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి. లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా.లు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని పోటాకు దశలో క్లోరాం ట్రానిలిప్రోల్ 20 ఎస్‌పి 0.4 మి. లీ లేదా కార్బాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రా.లు లేదా ఫ్లూబెండమైడ్ 20 డబ్ల్యు డి జి 0.25 గ్రా లేదా ఫ్లూబెండమైడ్ 48 ఎస్.పి 0.1 మి. లీ లీటర్ నీటి కలిపి చేసుకోవాలని సూచించారు

'వ్యర్థాల నిర్వహణ.. మానవ సుస్థిర అభివృద్ధి'


నవతెలంగాణ-గజ్వేల్



ఎన్సీసీ 33 బెటాలియన్ సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సీఏటీసీ క్యాంప్‌లో మంగళవారం ఎన్సీసీ కేడట్స్ కోసం విస్తరణ ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి సిద్దిపేటకు చెందిన జంతు శాస్త్ర విభాగాధిపతి నేచర్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి వ్యర్థాల నిర్వహణ మానవ సుస్థిర అభివృద్ధి అనే అంశంపై ప్రసంగించారు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని ధ్వంసం చేస్తే మానవజాతి విపరీత పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రకృతిని పరిరక్షించుకుంటూ మానవ అభివృద్ధి ముందుకు సాగాలని తెలియజేశారు.అతి పెద్ద సమస్యల్లో ప్లాస్టిక్ సమస్య దాన్ని నివారించకపోతే ప్రకృతి వైపరీత్యాలు సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను తడి పొడి చెత్తగా వేరు, కంపోస్టు తయారు చేసే విధానం, వివిధ వస్తువుల పునర్వినియోగం గురించి మొక్కలను పెంచడం సీడ్ బాల్ విధానం ఇత్యాది విషయాల పైన ఎన్సీసీ క్యాడట్స్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్, రామ్ హరి ఇతర ఆర్మీ అధికారులు ఏఎన్ఓ డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

మండల విద్యాధికారిని కలిసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల విద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రచ్చ కిష్టయ్యను బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో పాఠశాలల పరిస్థితి, విద్యార్థుల ఇబ్బందుల గూర్చి విద్యాధికారి తో చర్చించినట్లు పర్వతాలు తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలో అనేక ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్నారని, పాఠశాలల్లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్న పరిస్థితులను అధికారి దృష్టికి తీసుకెళ్లినట్టు పేర్కొన్నారు. విద్యాధికారిని కలిసిన వారిలో పర్వతాలు తోపాటు గర్నెపల్లి చంద్రం, రాజబాబు ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఏఈఓల విధులు

నవతెలంగాణ-బెజ్జంకి



డిజిటల్ క్రాప్ సర్వేపై ఒత్తిడి పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం మండలంలోని అయా గ్రామాల ఏఈఓలు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హజరయ్యారు. ఏఈఓలు రేణుకాశ్రీ, మౌనిక, శ్వేత, రచన, భరత్ కుమార్,విజయ్ హాజరయ్యారు

కార్మికుల, రైతాంగం సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-జగదేవపూర్



కార్మికులు, రైతాంగం సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. సీఐటీయూ జగదేవపూర్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు విద్యా ఖర్చులు, వైద్యం ఖర్చులు ప్రజలను కార్మికులను తీవ్రమైన ఇబ్బందులకు నెట్టబడుతున్నాయని అన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు పెంచాలని కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, గుర్తింపు కార్డు ఇవ్వాలని అన్నారు. హమాలీ భవన నిర్మాణం ఆటో లారీ డ్రైవర్లు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసి, సమగ్ర ప్రమాద బీమా పెన్షన్ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ వివిధ కారణాల రీత్యా ఆగిపోయిన రుణాలను వెంటనే షరతులు లేకుండా విడుదల చేయాలన్నారు. రైతు భరోసా,కౌలు రైతులకు రూ.12వేలు, అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్మికులకు సబ్బులు, నూనెలు, డ్రెస్సులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి, మాసంపల్లి కనకయ్య , వెంకట చారి లోకుల నర్సింలు, కనుకవ్వ, పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-మర్కుక్



బీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. వరదరాజపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తు వల్లపు రాజు (26) గొడుగు అంజయ్య (36) ఇటీవల కొన్ని నెలల క్రితం మృతిచెందారు. మంగళవారం మృతులకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమాను ఒక్కొక్కరికి రూ. 2 రెండు లక్షల చొప్పున ఇద్దరికీ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కె లేనివిధంగా రాష్ట్రం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యకర్తలకు అండగా ఉండాలని ఉద్దేశంతో ప్రమాద రూ.2 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో దాదాపు 97 వేల మంది బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిపారు.బల ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలతో రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు, ఇప్పటివరకు కాంగ్రెస్ ఏ ఒక్క హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, పీఎస్ఎస్ వైస్ చైర్మెన్ బాలరాజు, మండల కోఆప్షన్ లక్కాకుల సాహేర నరేష్, నాయకులు మేకల కనకయ్య, యావగారి సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసీ పోరం మాజీ మండలా ధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య, నర్సింలు, నగేష్, తదితరులున్నారు

లైంగిక దాడి నిందితున్ని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలి

- కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ

నవతెలంగాణ-చేర్యాల



కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట లో బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనకు నిరసనగా మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై కురుమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం నరసింహ మాట్లాడుతూ.. కురుమ సామాజిక వర్గానికి చెందిన 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక పై అదే గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు (22) లైంగిక దాడి చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ కేసును నీరుగార్చకుండా సీఎం స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా యుద్ధ ప్రాతిపదికన విచారణ చేపట్టి గతంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్, వరంగల్ జరిగిన యాసిడ్ దాడి నిందితులకు ఏ విధంగా వేశారో అదే తరహాలో ఈ నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, జయ మల్లేశం, మీస సత్యనారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు గౌడ రాజ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకుడు అందె అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్ తదితరులు, పాల్గొన్నారు.

ప్రపంచంలో పూలను పూజించే ఏకైక రాష్ట్రం తెలంగాణ

- మాజీ జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రపంచంలో పూలను పూజించే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇక్కడి ప్రజలు తీరొక్క పువ్వుతో బతుకమ్మను పేర్చి పూజిస్తారని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సులు అన్నారు. పట్టణంలోని శ్రీవాణి టెక్నో స్కూల్ పాఠశాలల ఆధ్వర్యంలో రంగనాయక సాగర్, భరత్ నగర్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఉపాధ్యాయులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటను ఆడారు. అనంతరం బతకములను నిమజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, అడ్వొకేట్ వెంకటలింగం, పాఠశాలల కరస్పాండెంట్లు శ్రీకాంత్ గౌడ్, సత్యం, ప్రిన్సిపాల్ సురేష్, పాఠశాలల డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం, మాచపూర్ మాజీ సర్పంచ్ బాబు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ తైక్వాండో సెలక్షన్

నవతెలంగాణ-సిద్దిపేట



ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్ 14, 17 బాల బాలికల తైక్వాండో సెలక్షన్ మంగళవారం పట్టణంలోని ఐఎంఏ హాల్లో నిర్వహించినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సౌందర్య తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు చెందిన 100 మంది తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు వెళ్తారని తెలిపారు. ఈనెల 17 నుంచి 19 వరకు జోగులాంబ గద్వాల్ నందు జరగనున్నాయని తెలిపారు. విద్యార్థులు మరింత సాధన చేసి, రాష్ట్రస్థాయిలో గెలుపొందాలని, సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు బానిసలైన గజ్వేల్ నేతలు

- మండిపడ్డ బీజేపీ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్



కేసీఆర్‌కు, హరీశ్‌రావుకు గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానిసలుగా మారి గజ్వేల్ అభివృద్ధిని కుంటూ పట్టించినట్లు బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, మండల అధ్యక్షులు అశోక్ గౌడు మండిపడ్డారు. మంగళవారం గజ్వేల్ చుట్టూ అసంతృప్తిగా ఉన్న రింగు రోడును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి మున్సిపల్ కు మంజూరైన నిధులను సిద్దిపేట నియోజకవర్గానికి తరలించి ఇక్కడ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. స్థానిక నాయకులు పూర్తిగా పదవులు, కాంట్రాక్టర్ ల కోసం బానిసలుగా మారి గజ్వేల్ ను నాశనం చేశారని వారు అన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ చుట్టూ పెండింగ్లో ఉన్న రింగ్ రోడ్డును పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కూడా గజ్వేల్ మున్సిపల్‌కు నిధులు మంజూరు చేయలేకపోయిందన్నారు. ఇప్పటికైనా పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీవి నీచ రాజకీయాలు

- కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను అవమానిస్తూ, తనపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడం సిగ్గుమాలిన చర్య అని, బీఆర్ఎస్ పార్టీవీ నీచ రాజకీయాలని కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ సురేఖ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మండిపడ్డారు. ఎంపీ రఘునందన్ రావు నేత పని వారి సమస్యలు పరిష్కరించాలని కోరు తూ దారాలతో తయారు చేసిన దండను సురేఖకు వేస్తే, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. మహిళల పట్ల బీఆర్ ఎస్ నాయకులకున్న చిత్తశుద్ధి కనబడు తుందన్నారు. ఇప్పటికైనా మహిళలను గౌరవిం చడం నేర్చు కోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ళు భువనగిరి రజిత, మంద వనజ, ఉమా, రూప, కవిత, సంతోష, సరస్వతి, లక్ష్మి, సుమలత, పాల్గొన్నారు.



ప్రహరీ నిర్మించుకుంటే.. కుల బహిష్కరణ!

- దేవక్కపల్లిలో అలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- ప్రజావాణిలో బాధితుడి ఫిర్యాదు



నవతెలంగాణ-బెజ్జంకి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో ఇంకా కుల బహిష్కరణ కోరలు చాస్తూనే ఉన్నాయి. ఇంటి చుట్టూ ప్రహరీ నిర్మించుకుంటే కుల బహిష్కరణ చేసిన ఘటన మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు జనాగం సతీశ్ వెల్లడించిన వివరాల ప్రకారం గత ఐదేళ్ల కిందట తన ఇంటి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేసుకోవాడానికి సమాయత్తమయ్యానని తెలిపారు. స్థానిక ఎస్సీ దళిత సామాజిక వర్గాల కుల పెద్దలు ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకుని ప్రహరీ నిర్మాణం చేపడుతున్నావని మాకు మద్యానికి నగదు అందించాలని లేనిపక్షంలో కుల బహిష్కరణ చేశారని బాధితుడు అవేదన వ్యక్తం చేశాడు. కుల బహిష్కరణపై అధికారులను పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ..కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కుల బహిష్కరణ ఘటనపై ఫిర్యాదు చేశానని సంబంధిత అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడు జనాగం సతీశ్ విజ్ఞప్తి చేశాడు.

ప్రజల రక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్

- ఏసీపీ మధు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రజల రక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏసీపీ మధు వెల్లడించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎలాంటి ధృవప త్రాల్లేని 50 ద్విచక్ర వాహనాల సీజ్ చేసి, రూ.13 వేల విలువైన మద్యం, ప్రభుత్వం నిషేధించిన రూ.3 వేలు గుట్కాలు స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ తెలిపారు. నార్కటిక్స్ డాగ్స్‌తో అనుమానస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని ఏసీపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, దుబ్బాక సీఐ శ్రీనివాస్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్‌ఐలు అపూర్వ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వక్ర పూరిత ప్రచారాన్ని సహించేది లేదు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

కొద్ది రోజుల కిందట దుబ్బాక లో జరిగిన ప్రభుత్వ ప్రోగ్రాంలో మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలోఅబద్దపు, విషపూరిత ప్రచారాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి వక్రపూరిత ప్రచారాలను సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల అధ్యక్షులు శేఖర్.



నవతెలంగాణ-రాయపోల్

ఐక్య ఉద్యమాలు, పోరాటాల ద్వారానే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించబడతాయని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం దౌల్తాబాద్ మండల అధ్యక్షులు అక్కం శేఖర్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యమత్యంతో పోరాడితేనే అనుకున్నది సాధిస్తాం అనే నినాదంతో సంఘటితంగా ఒకటై విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేసి క్రమబద్ధీకరించాలన్నారు. దౌల్తాబాద్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యకమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద, సిఆర్టిలు మంజుల,శిరీష, మమత, సరిత, లావణ్య, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు మోహన్, మనోహర్, చంద్రం, మండల వనరుల కేంద్రం సిబ్బంది పెంటయ్య, మల్లేశం, సిఆర్పిలు రాజు, నగేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వర్గల్ క్షేత్ర ఉత్సవాలకు మంత్రి పొన్నంకు ఆహ్వానం



నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ విద్యాధరి అమ్మవారిని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకోనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కాగా మూడో తేదీన ఉత్సవాలకు వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అంకురార్పణ జరగనుండగా, ఈ పర్వదినాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు సునీత రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోనున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు

తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తెలంగాణ తల్లి విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారని బీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిప్పంటించిన వ్యక్తిని మంగళవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. టెక్నాలజీ ద్వారా తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తిని గుర్తించామని అన్నారు. కామాద్రి రాంబాబు (34) తండ్రి రాజయ్య చౌటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి విగ్రహానికి వేసిన ముసుగుకు నిప్పంటించాడని తెలియజేశారు. నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని అన్నారు. శాంతి భద్రతలకు విఘతం కలిగించే ఎవరినైనా సరే విడిచి పెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

ఎంఈఓ రంగాకు సన్మానం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన గూగులోతు రంగనాయక్ కు బీజేపీ రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి మంగళవారం సన్మానం నిర్వహించారు. అనంతరం తిరుపతి నాయక్ మాట్లాడుతూ.. మల్లంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్నటువంటి రంగాకు ఎంఈఓగా ప్రమోషన్ రావడం ఆనందదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు భూక్య తిరుపతి నాయక్, లావుడియా రైనా నాయక్, సుధాకర్ నాయక్, సంతోష్ చౌహాన్, తిరుపతి నాయక్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు లావుడియా కిషన్ నాయక్, ఉపాధ్యాయులు మల్లేశం నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

ఈ జిమ్ కు వెళ్తే.. కింద పడడం ఖాయం



నవతెలంగాణ-దుబ్బాక

మున్సిపల్ కేంద్రంలోని రామసముద్రం చెరువు కట్టపై ఉన్న ఓపెన్ జిమ్ కేంద్రం వద్ద నిర్వహణ లేకపోవడంతో చుట్టూరా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగాయి. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ కేంద్రాల వద్ద కూడా పరిస్థితి ఇలాగే ఉన్నది. పలుచోట్ల వ్యాయామం చేసే జిమ్ పరికరాలు విరిగిపోయి, మరికొన్ని తుప్పు పట్టిపోయి సరిగా పనిచేయడం లేదు. పరికరాల కింద వేసిన "ఫ్లోరింగ్ మ్యాట్ షీట్లు" దెబ్బతిన్నాయి. ఆరోగ్యం కోసం వెళితే కాలు బెనకడమో , కింద పడిపోవడంమో జరిగి ఆసుపత్రికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని పలువురు పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ జిమ్ కేంద్రాలకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఇంగ్లీష్ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కొండపాక

కొండపాక మోడల్ స్కూల్ లో గంటల ప్రాతిపదికన బోధన చేయుటకు ఆంగ్ల ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ తెలిపారు. ఎంఏ బీఈడీ అర్హతతో పాటు గతంలో ఆదర్శ పాఠశాలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఈ నెల 16 న 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ మధు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణం చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ప్రమోద్, ప్రశాంత్, నర్సింలు, నితిన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మూడో బహుమతి అందుకున్న కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-చేర్యాల

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో మంగళవారం నిర్వహించిన 2024 -25 జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో సుమారుగా 30 టీమ్‌లు పాల్గొనగా అందులో చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని మూడో బహుమతి అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేదే సీపీఐ(ఎం)

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్



నవతెలంగాణ -దుబ్బాక

ప్రజా, కార్మిక, రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతూ.. వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్ అన్నారు. మంగళవారం దుబ్బాకలో సీపీఐ(ఎం) నాలుగో మహా సభ నిర్వహించారు.ఈ మేరకు సీపీఐ(ఎం) దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జీ.భాస్కర్ మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) మున్సిపల్ పరిధిలోని కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలను ఎజెండాగా తీసుకొని సీపీఐ(ఎం) ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఆ పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ఈ ప్రాంతంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకు భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. కేంద్రం బీజేపీ మతోన్మాద ప్రభుత్వం ప్రజల మధ్యన వైశ్యామాలను సృష్టిస్తూ.. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలిస్తుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ శాఖ పరిధిలోని సభ్యులందరూ ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధపడి ఈ మున్సిపల్ పరిధిలో సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ని మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు బత్తుల రాజు, సాజిద్, శ్రీనివాస్, వెంక ట్ స్వామి, రాజేందర్, ప్రశాంత్, రాములు, కనకయ్య, మల్లికార్జున్, లక్ష్మి, భాగ్యమ్మ పలువురు పాల్గొన్నారు.

కవికుమార్ చిత్రపటానికి నివాళ్లర్పించిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అక్కన్నపేట మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన దివిటి కవికుమార్ మృతికి మంగళవారం జిల్లా కలెక్టరెట్ లో పంచాయతీ శాఖ వారు నిర్వహించిన సంతాప సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి. ఈ సందర్భంగా స్వర్గీయ ఎంపీఓ దివిటి కవికుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కలెక్టర్ మాట్లా డుతూ.. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చెయ్యకుడదని హెల్త్ చెకప్ 40 వయసు దాటిన తర్వాత ప్రతి సంవత్సరం పూర్తి బాడి చెకప్ చెయుంచుకోవాలని ఎలాంటి పని ఉన్న వర్కింగ్ అవర్ లోనే అన్ని పనులు క్లోజ్ చేసుకోవాలని అన్నారు. తీసుకునే ఆహారం కూడా చాలా ముఖ్యమని రోజు లైఫ్ స్టైల్ లో వ్యాయామం తప్పనిసరిగా చెయ్యాలన్నారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీపీఓ దేవకిదేవి, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డిఎల్పిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి బాలిక కుటుంబానికి అండగా ఉంటాం

- కురుమ సంఘం నాయకులు



నవతెలంగాణ-కొమురవెల్లి

లైంగిక దాడికి గురైన బాలిక కుటుంబానికి కురుమ సంఘం అండగ ఉంటుందని కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహా అన్నారు. మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువన్నపేట గ్రామంలో బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అనంతరం చేర్యాల సీఐ ఎల్. శ్రీనును కలిసి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన 12ఏళ్ల మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు లైంగిక దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని, నిందితునిపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో వెంటనే విచారణ జరిపి బహిరంగంగా ఎన్ కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు జయ మల్లేశం అందె బీరయ్య, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షులు గౌడ రాజ్ కుమార్, కేవైసీఎస్ రాష్ట్ర నాయకులు అందే అశోక్, కురుమ సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఈరి భూమయ్య, జనగామ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు బాల్దే మల్లేశం, పెద్ద కురుమ మోటే శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి జుకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడీ ఉపేందర్ , కోశాధికారి ఎంద్రు వైకుంఠం, బోళ్ల మల్లేశం, సహాయ కార్యదర్శి రెవెల్లి చందు, మ్యాక యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కుల గణన జరిపిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి



నవతెలంగాణ-తొగుట

కుల గణన జరిపిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి అన్నారు. మంగళవారం ఆయన రాష్ట్ర వ్యాప్తంగా అధిక జనాభా కలిగిన బీసీలు కులాల వారీగా జనాభా లెక్కలు లేకపోవడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వనికి ఎన్నిసార్లు విన్నవించిన బీసీ జనాభా లెక్కలపై దృష్టి పెట్టలేదని, నేటి కాంగ్రె స్ గత ఎన్నికల ప్రచారంలో కామా రెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు రాజకీయం ప్రతినిధి పెంచుతామని చెప్పారన్నారు. బీసీ కులగనన చేపట్టిన తర్వాతనే ఎన్నికలకు పోవాలని లేని పక్షంలో రాష్ట్రంలో బీసీ కులాలని ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తా మని, అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్టంలో అన్ని కులాలని కలుపుకొని పెద్ద ఎత్తున రాజకీయం పదవుల వాటకోసం ఉద్య మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలొ మండల అధ్యక్షులు యాసరిని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి లింగం, కార్యదర్శి సాగర్, రాజకుమార్, కర్ణాకర్, జి.రాజు, టి. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-రాయపోల్

పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా చేసుకోగలమని, ముఖ్యంగా ప్రతి మనిషికి కంటిచూపు ఎంతో అవసరమని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలోఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ శరీరంలో కండ్లు అతి సున్నితమైన అతి ముఖ్యమైన అవయవాలు. ఎలాంటి కంటి జబ్బులు ఉన్న వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించామని, ఇందుప్రియాల్ గ్రామ ప్రజలు వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేయించుక ోవాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశామన్నారు. అలాగే శస్త్ర చికిత్సలు అవసరమైన రోగులకు ఆర్వీఎం ఆసుపత్రిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి శాస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్వీఎం మార్కెటింగ్ కోఆర్డినేటర్ గణేష్ రెడ్డి, వైద్యులు డాక్టర్ అపూర్వ, డాక్టర్ సుదేర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-కొమురవెల్లి

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా మారిందని బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రానికి చెందిన పోతుగంటి బిక్షపతి కి మంజూర్కైన రూ. 25.5 వేలు పోసాన్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఐలయ్య కు మంజూర్కైన రూ.51వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం వచ్చేలా కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కలదేవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక పై వివక్ష ఎందుకు..?

- దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎం.శ్రీకాంత్

నవ తెలంగాణ-దుబ్బాక

అధికారులు సిద్దిపేటకు ఇచ్చిన ప్రాధాన్యత దుబ్బాకకు ఇవ్వడం లేదని, ఈ వివక్ష దుబ్బాకపై ఎందుకు చూపుతున్నారని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మాడబోయిన శ్రీకాంత్ ప్రశ్నించారు. మంగళవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ... దుబ్బాకలో నూతన ఫైర్ స్టేషన్ భవన నిర్మాణం, కొత్త ఫైర్ ఇంజన్ వాహనాన్ని మంజూరు చేయాలని కోరుతూ దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఆర్నేళ్ల కిందట కరీంనగర్ డీఎఫ్ఓకు వినతి పత్రం అందజేశామన్నారు. దుబ్బాకలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కొనసాగుతున్న ఫైర్ స్టేషన్ కార్యాలయానికి నేటికీ నూతన భవనం,నూతన ఫైర్ ఇంజన్ వాహనాన్ని మంజూరు చేయకపోవడం దుబ్బాకకు జరుగుతున్న అన్యాయంగా భావిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటకు కొత్త ఫైర్ ఇంజన్ వాహనాన్ని మంజూరు చేసిన అధికారులు దుబ్బాక కు మాత్రం పాత వాహనంతోనే సరిపెడుతున్నారని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. వెంటనే దుబ్బాకకు నూతన ఫైర్ స్టేషన్ భవనం, నూతన ఫైర్ ఇంజన్ వాహనాన్ని మంజూరు చేయాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

జిల్లా ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సంస్కృతి , సాంప్రదాయలకు, ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరు సంతోషంగా చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్‌రావు సూచించారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు అడపచులు అందరూ కల్సి ఆడే గోప్ప పండగ బతుకమ్మ అని, దేశంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, అలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందన్నారు. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండు గను అధికారికంగా నిర్వహించిందని, రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. కేసీఆర్ నాయకత్వం లో ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరల పంపిణి చేశామని గుర్తు చేశారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహలతో చేసుకోవాలని కోరుకున్నారు.

సీపీఐ(ఎం) ఉద్యమంతో రింగ్‌రోడ్డు పనులు ప్రారంభం





నవతెలంగాణ-గజ్వేల్

ఆరేళ్లుగా నిలిచిపోయిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ చుట్టూ రింగ్ రోడ్డు పనులపై సీపీఐ (ఎం) నాయకులు చేపట్టిన ఉద్యమముతో పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. రింగ్ రోడ్డు నిలిచిపోవడంతో గజ్వేల్ నుంచి తూప్రాన్, చేగుంట, దౌల్తాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు వాహనాలకు ఇబ్బంది ఉండేది. రూ.240 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టింది. కొసరు పనులు సంగాపూర్, ధర్మారెడ్డి పల్లి రైల్వే బ్రిడ్జి వద్ద ఆరేళ్లుగా నిలిచిపోయాయి. ప్రజల ఇబ్బందులను గమనించిన సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టి రోడ్డును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నవ తెలంగాణ అనేక కథనాలు అందించింది. రైల్వే అధికారులు చేపట్టవలసిన పనులను ప్రారంభించారు. రింగ్ రోడ్డు పూర్తయితే భారీ వాహనాలు గజ్వేల్ పట్టడానికి వీలు ఉండదు. రింగ్ రోడ్డు ద్వారా సంగారెడ్డికి నేరుగా వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతో గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉంది. రింగ్ రోడ్డు కు సంబంధించిన మిగతా చోట్ల పని కూడా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులపై లాఠీచార్జ్ చేసినప్పుడు హరీశ్‌కు కన్నీళ్లు ఎందుకు రాలేదు

- మల్కాజిగిరి మాజీ ఎంపీ మైనంపల్లి హనుమంత రావు



నవతెలంగాణ-తొగుట

పంట భూములు గుంజుకొని ప్రాజెక్టులు నిర్మించి, లాటి చార్జ్ చేసి గ్రామాలను బలవంతంగా కాళీ చేసినప్పుడు హరీశ్ రావుకు ఎందుకు కన్నీళ్లు రాలేదని మల్కాజిగిరి మాజీ ఎంపీ మైనంపల్లి హనుమంత రావు ప్రశ్నించారు. మంగళవారం తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో స్థానిక దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో పర్యటించి, గ్రామస్థులు బాధలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దత్తత పేరుతో కొలుగురు గ్రామంలో బుల్డోజర్ నడుపుతూ ఇండ్లను కూల్చిన హరీశ్ రావు హైదరాబాద్ అభివృద్ధి కనిపించడం లేద అన్నారు. బుల్డోజర్ లకు అడ్డం పడుకుంటానని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నైజం పాలనలో మూసి నది భారీగా ఉప్పొంగి 20 శాతం ప్రజ లు మృతి చెందారని, అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ నిర్మాణంలో నిర్వాసితులకు అన్యాయం చేసినప్పుడు రాని కన్నీళ్లు హైదరాబాద్‌లో మొసలి కన్నీళ్లు కారుస్తు న్నారని ఎద్దేవా చేశారు. హైడ్రా బాధితులకు నా హస్తి, నా భార్య హస్తి మొత్తం ఖర్చు చేసి ఆదుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, కేటీఆర్, హరీశ్‌రావులు మీ ఆస్తులు పంచేందు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రాజెక్టు ల నిర్మాణం లో నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తుక్కాపూర్ గ్రామ ప్రజల బాధలను నివారించేందుకు ఇండ్లు కట్టించే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు ల కోసం సహకరించిన నిర్వాసితు లందరి మేలు చేకూరుతుందన్నారు. నిర్వాసితు లకు ఉసురు తగిన మట్టి కొట్టుకుపోయరని అన్నారు. జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, పూజల హరి కృష్ణ, మాజీ సర్పంచ్ విజయ్ రెడ్డి, నాయకులు స్వామి, ఉప్పలయ్య, కృష్ణ, నియోజకవర్గ నాయ కులు, కార్యకర్తలు, తుక్కాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దగుండవెల్లిలో కనువిప్పు పై అవగాహన



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూఢనమ్మకాలు నమ్మవద్దని దుబ్బాక ఎస్‌ఐ వి.గంగరాజు అన్నారు. మండలం పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో మంగళవారం రాత్రి సిద్దిపేట జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, సోషల్ మీడియా దాని ప్రభావం గురించి, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి, ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపవద్దు, వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. మన బ్యాంకు డీటెయిల్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధమని, టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100, 112 లకు కాల్ చేయాలని తదితర అంశాల గురించి. ఎస్ఈడి స్క్రీన్ వీడియో, ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా తరలిస్తున్న, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది, కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి ర్యాంకు సాధించిన శ్రీశైలంకు సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలలో సిద్దిపేట జిల్లాలో సాంఘిక శాస్త్ర సబ్జెక్టు సంబంధించిన ఫలితాల్లో మొట్టమొదటి ర్యాంకు సాధించిన చేర్యాల మండలం లోని రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఇదే మండలం నాగపురి గ్రామానికి చెందిన కాట శ్రీశైలం ను మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కరుణాకర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లా డుతూ.. పోటీ పరీక్షల్లో పాల్గొనే ప్రతి విద్యార్థిని, విద్యార్థులు శ్రీశైలంను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. శ్రీశైలం పేద కుటుంబంలో జన్మించి అన్ని రకాల చదువులు ప్రభుత్వ విద్యా సంస్థలో అభ్యసించి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించినందుకు గర్వకారణంగా ఉందన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని 4వ వార్డు శ్రీనగర్ కాలనీలో పద్నాలుగవ ఫైనాన్స్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగోలు చంటి, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, ఆడెపు నరేందర్, నాయకులు నాగేశ్వర్ రావు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు భాగయ్యపెద్ది తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ

నవతెలంగాణ-రాయపోల్



సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేయడం పాఠశాల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలని రాయపోల్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలోని పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగేడు, గునుగు, చామంతి తోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. చిన్నారి విద్యార్థులకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలకు సహకరించిన తల్లిదండ్రులకు, పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రాంతి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక క్రాంతి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరా లు ఘనంగా జరిగాయి. విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను అద్భుతంగా తీర్చిదిద్దారు. తల్లిదండ్రులు కూడా బతుకమ్మలతో వచ్చి పిల్లల్ని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ హాజరై పండుగ ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేశారు. పాఠశాల చైర్మెన్ అర్పితా రెడ్డి బతుకమ్మ పండుగను, తెలంగాణ ప్రజలు చేసుకునే విధానం గురించి కన్నులకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భగవాన్ రెడ్డి , మహేందర్ వర్మ , ప్రిన్సిపల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు











నవతెలంగాణ-తూప్రాన్ :మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయిపల్లిలో ప్రధానోపాధ్యాయురాలు పి.శారద ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా చేసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పెద్ద బతుకమ్మను రకరకాల పూలతో పేర్చి బతుకమ్మ ఆటలు ఆడిపాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి కోలాటం ఆటలు ఆడి బతుకమ్మ పండుగ సంబరాలను ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి.సిద్ధిరాములు, శివకుమార్, వసుధ, రతన్, పద్మ, మల్లిక, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియా ఇంటర్నేషనల్ స్కూల్లో :తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల ఒలంపియా ఇంటర్నేషనల్ స్కూల్లో మంగళవారం వైభవంగా బతుకమ్మ సంబరాలను చేసుకున్నారు. బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలిపేలా ప్రదర్శించి తెలంగాణ సాంప్రదాయాల గురిం చి పూర్తిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ చైర్మెన్, జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మెన్, జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్, జోగి రెడ్డి, కరస్పాండెంట్, సౌరీలమ్మ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు

పల్లవి మోడల్ స్కూల్లో: మున్సిపాలిటీ పరిధిలోని పల్లవి మోడల్ స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు బతుకమ్మను ఏర్పాటు చేసి ఆటపాటలతో సరదాగా ఆడిపాడారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ డాక్టర్ పివి రమణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు బతుకమ్మ దసరా పెద్ద పండుగని, అందరికీ తమ పాఠశాల తరుపున ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాకేష్ కుమార్ దేశ్ పాండే, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో : బతుకమ్మ పండగ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో బతుకమ్మ పండగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని తూప్రాన్ ఎంఈఓ, జడ్పీహెచ్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు పర్వతి సత్యనారాయణ మంగళవారం బతుకమ్మ గొప్పతనాన్ని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే అని, బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజులపాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారని, అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజులు ఆడపడుచులు చేసుకునే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ప్రసన్న వదన, ఝాన్సీరాణి, లత, కాంతమ్మ, కళ్యాణి, సుధారాణి, జ్ఞానేశ్వరి, శైలజ,రమణి, సిఆర్పి స్వాతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలల: తూప్రాన్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను మంగళవారం నిర్వహించారు. రంగురంగుల పూలతో తయారుచేసి బతుకమ్మను గౌరమ్మగా పూజించి బతుకమ్మ పండుగ చేసుకుంటామన్నారు. ప్రకృతిని ఆరాధించే పండుగగా పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహపరితంగా బతుకమ్మలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి కోలాటం గర్బ తదితర ఆటపాటలతో అలరించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.ఫ్లోరెన్స్, సత్యవతి, విజయలక్ష్మి, మంజుల, ఏకె.పద్మ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

చేగుంట: మండలంలోని వివిధ గ్రామ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అలాగే బ్రిలియంట్, శ్రీ కష్ణవేణి ప్రయివేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బతుకమ్మ సంబరాలకు ఎంఈఓ నీరజ హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆడి పాడి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ నీరజ మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణ సాంప్రదాయాలకు, సంస్కృతికి ప్రత్యేకత అని, ఈ సంబరాలు పాఠశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, రాజేశ్వర్ సుధాకర్ రెడ్డి, సురేందర్, చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, వెంకటేష్, వడియారం ప్రధానోపాధ్యాయులు సిద్ధ రాములు, ఇతరులు పాల్గొన్నారు.

పాపన్నపేట: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండగ బతుకమ్మ పండగని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. మంగళవారం శ్రీవిద్య పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అమర్చి, సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ ఆడారు. మరికొందరు దాండియా పాటలతో కోలాటం ఆడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుంధర, ఇందిరా, అనురాధ, సునీత, ప్రియాంక, స్రవంతి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ములుగు: మండలంలోని ఆర్ అండ్ఆర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తునికి బొల్లారంలో స్వయం పాలన దినోత్సవం, బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.ఎన్ కవితా దేవి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్ర పోషించారు. ఆర్జేడీగా పి.శ్రీశైలం, డీఈఓగా వినయ్,హెచ్ఎంగా ఎం శివాని, ఎంఈఓగా బి. అఖిల, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కార్యక్రమానికి మార్గనిర్దే శకత్వం చేశారు . అనంతరం ఉపాధ్యాయులుగా ఉత్తమ పాత్ర పోషించిన విద్యార్థి నీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. అనంతరం బతుకమ్మ ఉత్సవాలను











నిర్వహించి, ఆటపాటలతో, కోలాటాలతో , కోలాహలంగా సందడి చేశారు.

గజ్వేల్: ప్రభుత్వ విద్యా సౌదంలోని ప్రభుత్వ డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు .అనంతరం ప్రిన్సిపాల్ నిఖత్ అంజు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ప్రకృతిని పూలతో గౌరవించి పూజించే సంప్రదాయం ఒక్క తెలంగాణలోనే చేసుకుంటామన్నారు. తెలంగాణ బతుకు తెరువుకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ అన్నారు. ప్రకృతి మానవ జీవితానికి అవసరమైన అన్ని రకాలైన సదుపాయాలు కల్పించడం వలన ఆ ప్రకృతికి పూలతో పూజించడం బతుకమ్మ పండగగా రూపాంతరం చెందింది అన్నారు. భిన్నమైన రంగురంగుల పూలు ఏ విధంగా అయితే ఒక బతుకమ్మగా ఏర్పడుతుందో మనదేశంలోని సబండ వర్గాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించే విధంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. అలివేలు, ఐక్యూసీ కోఆర్డినేటర్ డా. వెంకటేష్, డా. కవిత, మంజుల, పద్మ, లావణ్య, భావన, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ కమల క్రిస్టియాన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ అనేది ప్రకృతిని పువ్వులతో పూజించే పండుగ అని తొమ్మిది రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఆడపడుచులు ఆడుకునే అందమైన గొప్ప తెలంగాణ పండగ అని కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. బతుకమ్మ అనగా బతుకు నిచ్చేది అని తెలియజేశారు. విద్యార్థినిలు ఆటపాటలతో సంబరాలను ఆనందంతో బతుకమ్మను సెలబ్రేట్ చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆక్యువేసి కోఆర్డినేటర్ మహాలక్ష్మి, ఆంగ్ల ఉపన్యాసకులు శోభారాణి, అర్చన, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సరోజ, తదితరులు పాల్గొన్నారు

కొండపాక: మండల పరిధిలోని తిప్పారం , కొండపాక, ఖమ్మం పల్లి, దమ్మకపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అంతా కలిసి తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో పెట్టి బతుకమ్మ ఆడారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి , ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి , మాధురి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

సిద్దిపేట: పట్టణంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు అంబరన్నంటాయి. ఈ మేరకు చిన్నారి విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, నృత్యాలు, కోలాటాలు, ఆడుతూ పాటలు పాడారు. అనంతరం జిల్లా ప్రయివేట్ పాఠశాలల అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా జరపడానికి, చిన్ననాటి నుండే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాన్ని అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు. అనంతరం కోమటి చెరువు వద్ద ఆడి, పాడి బతుకమ్మలను నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్కుక్: మండలంలోని శివారు వెంకటపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి మాట్లాడుతూ.. పువ్వులతో పూజించేటువంటి పండుగ దేశంలో కేవలం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నదని, పండగ యొక్క ప్రధాన ఉద్దేశం ప్రకృతిని పరిరక్షిస్తే అది మనల్ని పరిరక్షిస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి , తుమ్మ కుమార్ , సృజన , పద్మజా , మధు, ముత్తయ్య, తదితరులున్నారు.

గజ్వేల్ రూరల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు , ఉపాధ్యాయులు, వివిధ రంగుల గల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరీదేవిని పూజించి ఆటపాటలతో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎంఈఓ సునీత మాట్లాడుతూ..బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పి గొప్ప పండుగన్నారు. తొమ్మిది రోజులు ఆటపాటలతో సాగి సద్దుల బతుకమ్మ రోజున గౌరమ్మను సాగనంపడంతో బతుకమ్మ పండుగ ముగుస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు వలన విద్యార్థులకు చిన్నతనము నుండే మన సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల విశిష్టత తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి, డైరెక్టర్ థామస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ విజయపాల్ రెడ్డి, రాయప్ప, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు స్కూల్ ఆవరణలో విద్యార్థులు బతుకమ్మ పేర్చి ఆడారు. విద్యార్థినిలు అందరూ, ఆనందోత్సాహాల మధ్య బతకమ్మ ఆడడం అందరికీ ఆనందాన్ని















ఇచ్చిందని పాఠశాల హెడ్మాస్టర్ మధునాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన, రెహల, అంగన్వాడీ ఉపాధ్యాయులు రమ పద్మ ఆయాలు రాజేశ్వరి, రమ, తదితరులు పాల్గొన్నారు

మిరుదొడ్డి: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రిన్సిపల్ అర్చన ప్రియదర్శిని అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలలో విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అర్చన ప్రియదర్శిని మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, బతుకమ్మ విశిష్టత, చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన విద్యార్థులకు తెలియజేయాలని పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించామన్నారు.అనంతరం విద్యార్థులు బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు.

ప్రాథమిక పాఠశాలలో: అక్బర్ పేట్-భూంపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ప్రేమించడం, ఆరాధించడం తెలంగాణ ప్రజల యొక్క ప్రత్యేకతని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రంగురంగుల పువ్వులతో బతుకమ్మని పేర్చి, బతుకమ్మ పాటలను పాడుతూ ఆడుతూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ పెరుమాండ్ల శ్రీనివాస్, బాలకృష్ణ రాజేశ్వరి, ఇందిర, సరిత, నవిత విద్యార్థులు పాల్గొన్నారు

హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఈ నెల 7న సాయంత్రం నిర్వహించే బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని మహిళలంతా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మండలంలోని పందిళ్ల గ్రామంలో వాల్ పోస్టర్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరుణోదయ విమలక్క, బీసీ, రవాణా శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ బహుజన హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. స్త్రీలపై జరుగుతున్న దాడులకు అఘాయిత్యాలకు నిరసనగా స్త్రీల ఆత్మగౌరవానికి రక్షణగా బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విమలక్క నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మార్క అనిల్ గౌడ్, దండి లక్ష్మి , శ్రీదేవి కోడూరి , ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సార్ సీవీ రామన్ ఉన్నత పాఠశాలలో: హుస్నాబాద్ పట్టణంలోని సార్ సీవీ రామన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు బంతి, చామంతి , తంగేడు ,గునుగు, గులాబీ పుష్పాలతో బతుకమ్మను పేర్చి సంప్రదాయపద్ధంగా బతుకమ్మ ఆడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రతిఏటా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు . తెలంగాణ బతుకమ్మ కీర్తిని ప్రపంచానికి తెలిసేలా పువ్వులను పూజించే సంస్కృతి గొప్పతనం తెలంగాణకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేట అర్బన్ : సిద్దిపేటలోని మాడులస్ స్కూల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ మేరకువిద్యార్థులు గునుగు, తంగేడు, చేమంతి, బంతి వంటి తిరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో సంబరాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏడాది పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తూన్నామన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా బతుకమ్మ సంబరాలను నిర్వహించామని, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని ఆటపాటలతో సాంస్కృతిక సాంప్రదాయ దుస్తులతో అలరించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం బతుకమ్మలను సమీప కుంటలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.















కోహెడ: మండల కేంద్రంలోని కేరళ మోడల్ ఇంగ్లీష్ మీడియం, ఆదర్శ ఇంగ్లీష్ మీడియం, అంగన్‌వాడీ 2 పాఠశాలలో బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ఆటపాటలతో మంగళవారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థినీ విద్యార్థులు తీరొక్క పువ్వులు తీసుకువచ్చి బతుకమ్మలు పేర్చి, ఉపాధ్యాయులు, విద్యార్థుల కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. కోలాటం నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సంతోషంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాంలో ఉపాధ్యాయులు వినయ్ థామస్, హన్సీ, అంజయ్య, శైలజ, రమ, అనూష, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

నంగునూరు: నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల, నంగునూరు ఉన్నత పాఠశాలలో బతుకమ్మ లను పేర్చి డీజె సౌండ్ తో విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటలతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ జానయ్య , నంగునూరు ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు. ఈ సంబరాలలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి నగర్ కాలనీకి చెందిన శ్రీ శక్తి మహిళా గ్రూప్ మహిళలు ముందస్తుగా మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల నీరజ, పెద్ది మంజులా రెడ్డి, బెజగం లతా, ఇర్రి ఉమారాణి, యాంసాని త్రివేణి, కొండ లక్ష్మి, సుజాత, కావ్య , లక్ష్మి,బాశెట్టి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని ఎంపీపీస్- 1లో హెచ్ఎం సక్కుబాయి ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా చేసుకున్నారు. బతుకమ్మ పండగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ బతుకమ్మ ఆడడం జరిగిందని హెచ్ఎం అన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం జ్యోతి, పద్మ, స్వామయ్య, నర్సింహారెడ్డి, మధ్యాహ్న భోజన కార్మికురాల్లు నర్సమ్మ, పద్మ పలువురు పాల్గొన్నారు

తొగుట: మండలంలోని గుడికందుల, కాన్గల్ ఉన్నత పాఠశాలల్లో, చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపా ధ్యాయులు ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలను నేర్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు రంగురంగుల పూలను తీసుకు వచ్చి తీరక్క బతుకమ్మలను పేర్చి పాట పాడుతూ ఆటలాడి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.